# ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnol,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 01 సంచిక -303 పేజీలు - 08 వెల - 06/- గురువారం 6 ఫిబ్రవరి 2025


# డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు చేయండి

## ఢిల్లీ పర్యటనలో బిజీగా మంత్రి లోకేశ్



**పలువురు కేంద్రమంత్రులతో భేటీ**

**ఏపీలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై వివరణ**

**రాష్ట్రంలో 20లక్షల ఉదయోగాల కల్పనకు కట్టుబడి ఉన్నాం**

**మీడియాతో మాట్లాడుతూ లోకేశ్ వెల్లడి**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 05, రిపబ్లిక్ న్యూస్ :- :రాష్ట్రంలో ఐటీ అభివృద్ధికి అండగా ఉండాలని కేంద్ర మంత్రులను కోరినట్టు ఏపీ ఐటీశాఖమంత్రి నారా లోకేశ్ తెలిపారు. దిల్లీలో పలువురు కేంద్రమంత్రులను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఏపీలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి కేంద్ర మంత్రులకు వివరించారు. వివిధ శాఖల మంత్రులతో ఆయా సమస్యలపై చర్చించా. విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు సాయం చేయాలనికోరు. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రాజెక్టులపై రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ ఆరా తీశారు. కేంద్రం నుంచి రావాల్సిన బిల్లులు త్వరగా ఇవ్వాలని కోరా. విశాఖ స్టీల్



ప్లాంట్‌కు ప్యాకేజీ ఇచ్చిన కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు.. 20లక్షల ఉద్యోగాలు ఇస్తామనే హామీకి కట్టుబడి ఉన్నాం. రాష్ట్రంలో ఐటీ సేవలు, గ్రీన్ హైడ్రోజన్, రెన్యువబుల్ ఎనర్జీ విస్తరిస్తాం అని వివరించారు. ఇకపోతే కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో అభివృద్ధి కార్యాచరణలు, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన కార్యక్రమాలను రాజ్ నాథ్ సింగ్‌కి వివరించారు.

మిగతాది 2లో...

# బిజెపికే మొగ్గు

## న్యూఢిల్లీలో అన్ని సర్వేల్లోనూపగ్గాలు బిజెపికే ఎగ్జిట్ పోల్స్ ప్రకటించిన ఆయా సంస్థలు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 05, రిపబ్లిక్ న్యూస్ :- న్యూఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిచడంతో ఆయా సంస్థలు తమ ఎగ్జిట్ పోల్స్ విడుదల చేశాయి. ఢిల్లీ ఓటరు.. బీజేపీకి పట్టం కట్టినట్లు దాదాపు అన్ని సర్వేల్లో స్పష్టమైనట్లు ఈ ఎగ్జిట్ పోల్స్ ద్వారా వెల్లడవుతోంది. అయితే కేకే సర్వే మాత్రం ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీలో మళ్లీ వరుసగా అధికారాన్ని చేపడుతోందంటూ తన సర్వేలో స్పష్టం చేసిందిమిగతాది 2లో...

# తెలంగాణలోనూ చికిత్సకు అనుమతి

**: ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య పథకంపై చంద్రబాబు ప్రభుత్వం కీలక నిర్ణయం**

**ఆసుపత్రులను గుర్తించాలని ఎన్టీఆర్ వైద్య సేవ సీఈవోకు ఆదేశాలు**



ఫిబ్రవరి 05, రిపబ్లిక్ న్యూస్ :- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య బీమా పథకం అమలుపై కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ డీఎంఈ గుర్తించిన ఆసుపత్రులలో చికిత్స పొందేందుకు ప్రభుత్వ ఉద్యోగులకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.మిగతాది 2లో...

# నేడు ఎపికేబినేట్ భేటీ

## బడ్జెట్ సమావేశాలు.పలు సమస్యలపై చర్చ



అమరావతిఫిబ్రవరి 05, రిపబ్లిక్ న్యూస్ :- ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి గురువారం ఉదయం 11 గంటలకు సమావేశం కానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఏపీకి సంబంధించి పలు అంశాలపై మంత్రిమండలిలో కీలక చర్చ జరగనుంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలతో పాటు పలు అంశాలపై చర్చించే అవకాశం ఉంది.ఈ నెలాఖరులో జరగనున్న అసెంబ్లీ సమావేశాలపై క్యాబినెట్ మీటింగ్ అనంతరం సీఎం చంద్రబాబు మంత్రులతో చర్చించనున్నారు. ఏపీలో జరగనున్న రెండు గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నద్ధతపైనా చర్చ జరగనున్నట్లు తెలుస్తోంది. ఉన్నత విద్యామండలికి ప్రత్యేక కమిషనరేట్ ఏర్పాటుపైనామిగతాది 2లో...

# విశాఖ కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్..




సికింద్రాబాద్ పరిధిలోని సెక్షన్ విజయవాడ డివిజన్ లోకి!

సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ను ఖరారు చేసిన భారత రైల్వే శాఖ

విశాఖ, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లతో రైల్వే జోన్

కొండపల్లి-మోటుమర్రి సెక్షన్ విజయవాడ డివిజన్ లో విలీనం

2లో

# జగన్ హయాంలో మద్యం అక్రమాలపై విచారణ

**విజయవాడ కమిషనర్ ఆధ్వర్యంలో సిట్**



అమరావతి,ఫిబ్రవరి 05, రిపబ్లిక్ న్యూస్ :- ఏపీలో 2019 అక్టోబరు నుంచి 2024 మార్చి వరకు జరిగిన మద్యం అక్రమాలపై సిట్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబు ఆధ్వర్యంలో ఏడుగురు సభ్యులతో సిట్‌ను నియమించింది. మద్యం అమ్మకాలకు సంబంధించి సిట్‌కు అవసరమైన పూర్తి సమాచారం ఇవ్వాలని ఎక్సైజ్ శాఖకు ఆదేశాలు జారీ అయ్యాయి.మిగతాది 2లో...

# జగన్ 2.0ని చూస్తారు..

**30 ఏళ్లపాటు మనకుతిరుగు లేదు**

**కార్యకర్తలకు జగన్ భరోసా**



అమరావతి,ఫిబ్రవరి 05, రిపబ్లిక్ న్యూస్ :- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బతుకుతోందని.. ఈ రాష్ట్రాన్ని 30 ఏళ్ల పాటు ఏలుతోందని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ జోస్యం చెప్పారు. వచ్చేది వైసిపియేనని, అందరూ ధైర్యంగా ఉండాలన్నారు. అయితే పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బెదిరిస్తారు.. దొంగ కేసులు పెడతారు.. అలాగే జైల్లో సైతం పెడతారని.. అయినా రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తామని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు. మీకు మంచి చేసిన వారినీ.. అలాగే చెడు చేసిన వారినీ.. ఇద్దరినీ గుర్తుపెట్టుకొండంటూ పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా వైఎస్ జగన్ కీలక సూచన చేశారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో విజయవాడ నగరపాలక సంస్థలోని వైసీపీ కార్పొరేటర్లతోపాటుమిగతాది 2లో...

# స్థానిక సంస్థలకే అనుమతుల అధికారం




భవన నిర్మాణ అనుమతులకు

ఏపీ ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలు

ఇకపై రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రాంత స్థానిక సంస్థలకే అనుమతుల అధికారం

300 చదరపు మీటర్లు మించని నిర్మాణాలకు స్వయంగా యజమానులే ప్లాన్ ధ్రువీకరించి అప్ లోడ్ చేసే అవకాశం

పోర్టల్ లో ప్లాన్ అప్ లోడ్ చేసేందుకు నిబంధనలు సరళతరం

2లో

# పుణ్యస్నానం ఆచరించిన ప్రధాని మోడీ

## కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తజనం



ప్రయాగ్‌రాజ్,: అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహాకుంభ మేళా ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రతిరోజూ కోట్లాది మంది వచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. మౌని అమావాస్య రోజు జరిగిన దుర్ఘటన తప్ప అన్ని రోజులు సజావుగా సాగుతున్నాయి. తాజాగా ప్రధాని మోడీ కూడా బుధవారం పుణ్యస్నానం ఆచరించారు. భీష్మ అష్టమి సందర్భంగా ఆయన ప్రయాజ్ రాజ్ వచ్చి త్రివేణి సంగంలో స్నానమాచరించి, సూర్యుడికి తర్పణం వదిలారు.మిగతాది 2లో...



# జగన్ 2.0ని చూస్తారు..

(మొదటి పేజీ తరువాయి)
ముఖ్య నాయకులతో మాజీ సీఎం వైఎస్ జగన్ సమావేశమయ్యారు. ఒక్కటే గుర్తు పెట్టుకొండంటూ పార్టీ కేడర్‌కు ఆయన కీలక సూచనలు చేశారు. ఈ జగన్ 2.0 వేరుగా ఉంటుందన్నారు. ఈసారి కార్యకర్తల కోసం జగన్ ఏం చేస్తాడో చూపిస్తాని తెలిపారు. గతంలో పార్టీ శ్రేణులకు అధిక ప్రాధాన్యత ఇవ్వ లేకపోయానని చెప్పారు.

అయితే పార్టీలోని కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని ఎవరిని వదిలిపెట్టమని వైఎస్ జగన్ హెచ్చరించారు. అక్రమ కేసులు పెట్టిన వారిపై ప్రైవేట్ కేసులు వేస్తామని స్పష్టం చేశారు. వారిని చట్టం ముందు నిలబెడతాంటూ వారికి వైఎస్ జగన్ భరోసా కల్పించారు. గత జగన్ ప్రభుత్వ హాయంలో కార్యకర్తలకు అంత గొప్పగా చేయ లేక పోయిండవచ్చు.. కానీ ప్రతి పథకం, ప్రతి విషయంలో మొట్టమొదటిగా ప్రజలే గుర్తుకు వచ్చారని.. వారి కోసమే తాను తాపత్రయపడ్డానని ఈ సందర్భంగా ఆయన వివరించారు. వారి కోసమే తన టైం కేటాయించానని.. ప్రజల కోసమే అడుగులు వేశానన్నారు. అయితే ప్రస్తుతం సీఎం చంద్రబాబు.. మన కార్యకర్తలను పెడుతున్న ఇబ్బందులు చూశానన్నారు. అలాగే కార్యకర్తల బాధలను సైతం గమనించానని చెప్పారు. వారి అవస్థలను సైతం చూశానని.. వీళ్ల కోసం అండగా ఉంటాడని ఈ సందర్భంగా వైఎస్ జగన్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో ప్రతి నియోజకవర్గంలో పేకాట క్లబ్‌లు నడుపుతున్నారన్నారు. మొన్నటి ఎన్నికల్లో కూటమి 164 స్థానాలను కైవసం చేసుకుంది. ఇక వైసీపీ కేవలం 11 సీట్లకు పరిమితమైంది. దీంతో ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా సైతం దక్కలేదు. అయినా తమ పార్టీకి ప్రతిపక్ష హోదా కల్పించాలంటూ స్పీకర్‌కు లేఖ రాశారు. సంఖ్య బలం లేకుండా ఆ హోదా ఇవ్వడం సాధ్యం కాదంటూ ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో తనకు ప్రతిపక్ష నాయకుడి హోదా కేటాయించే వరకు తనతోపాటు తన పార్టీ ఎమ్మెల్యేలు ఎవరు అసెంబ్లీలో అడుగు పెట్టమని వైఎస్ జగన్ కీలక ప్రకటన చేశారు. అంతేకాదు.. తనకు ప్రతిపక్ష నాయకుడి హోదా కేటాయించాలంటూ వైఎస్ జగన్.. ఏపీ హైకోర్టును ఆశ్రయించిన విషయం విదితమే. ఇక 2019 ఎన్నికల్లో వైసీపీ 151 అసెంబ్లీ స్థానాలను గెలుచుకొంది. దీంతో వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్.. అసెంబ్లీలో మూడు రాజధానుల ప్రకటన చేశారు. అదీకూడా ప్రతిపక్ష నేతగా రాజధాని అమరావతికి మద్దతు ప్రకటించిన ఆయన.. సీఎం కాగానే మాటతప్పి మడం తిప్పేశారు.

# నేడు ఎపికేబినేట్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)
క్యాబినెట్‌లో మంత్రులు చర్చించే అవకాశం కనిపిస్తోంది. క్యాబినెట్ సమావేశాల్లో పలు అంశాలకు మంత్రిమండలి ఆమోదముద్ర పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కేబినేట్ మీటింగ్‌కు హాజరు అయ్యే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. ప్రధానంగా వైసీపీ హయాంలో ఫ్రీ హోల్డ్ చేయబడిన 22-ఏ భూముల వ్యవహారం చర్చకు వచ్చే అవకాశం కనిపిస్తోంది. విశాఖ పంచగ్రామాల సమస్యపైనా చర్చ జరగనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆ భూములకు సంబంధించి ఏపీ సర్కార్ పరిష్కారం చూపించింది. అయితే స్థానికులకు ప్రత్యామ్నాయంగా అదే విలువ కలిగిన భూముల కేటాయించాలని చంద్రబాబు సర్కార్ యోచిస్తోంది. దానిపై క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఎస్ఐపీబీలో ఆమోదించిన రూ.44.776 కోట్ల విలువైన 15 ప్రాజెక్టులకు క్యాబినెట్ ఆమోదముద్ర పడే అవకాశం కనిపిస్తోంది. ఈ ప్రాజెక్టుల ద్వారా 19,580 మంది యువత ఉద్యోగ అవకాశాలు పొందనున్నారు.

# బిజెపికే మొగ్గు

. కానీ చాణక్య స్ట్రాటజీస్, పీపుల్స్ పల్స్, రిపబ్లిక్ పి మార్క్ మాత్రం బీజేపీదే హస్తిన పీఠమని వెల్లడించింది. 70 స్థానాలున్న ఢిల్లీ అసెంబ్లీకి ఒకే విడతలో పోలింగ్ జరిగింది. ఇప్పటి వరకు 58.20 మేర పోలింగ్ శాతం నమోదయింది. అలాగే పోలింగ్ కేంద్రం వద్ద క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు హక్కు వినియోగించుకొనే అవకాశాన్ని ఎన్నికల సంఘం అధికారులు కల్పించారు. పీపుల్స్ పల్స్- కొడిమో సంస్థల సంయుక్త ఎగ్జిట్‌పోల్ సర్వే ప్రకారం.. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ జెండా ఎగరనుందని స్పష్టం చేసింది. ఈ సర్వేలో బీజేపీ 51-60, ఆప్ 10-19, కాంగ్రెస్‌తోపాటు ఇతరులకు చోటు దక్కదని స్పష్టం చేసింది. అయితే ఢిల్లీలోని మహిళా ఓటర్లు మాత్రం ఆమ్ ఆద్మీ పార్టీకి జైకొట్టినట్లు పీపుల్స్ పల్స్ కొడిమో వెల్లడించింది. చాణక్య స్ట్రాటజీస్: బీజేపీ 39 నుంచి 44 స్థానాలు, ఆప్ 25 నుంచి 28 స్థానాలు, కాంగ్రెస్ పార్టీ 2 నుంచి 3 స్థానాలు, పీపుల్స్ పల్స్: బీజేపీ 51 నుంచి 60, ఆప్ 10 నుంచి 19 స్థానాలు, కేకే సర్వేలో మాత్రం ఆప్ 39, బీజేపీ 22, రిపబ్లిక్ పిమార్క్: బీజేపీ 39 నుంచి 49, ఆప్ 21 నుంచి 31, కాంగ్రెస్ పార్టీ 1స్థానం గెలుస్తాయని వెల్లడించింది. సర్వే ప్రకారం పోటీ ఆప్, బిజెపిల మధ్యే సాగింది. కాంగ్రెస్ ఎక్కడా గట్టి పోటీ ఇవ్వలేదని తేలిపోయింది.

# వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న పవన్ కళ్యాణ్

## వైద్యుల సూచన మేరకు విశ్రాంతి

అమరావతి,ఫిబ్రవరి 05, రిపబ్లిక్ న్యూస్ :- ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అనారోగ్యానికి గురయ్యారు. ఆయన వైరల్ ఫీవర్‌తోపాటు స్పాండిలైటిస్‌తో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. వైద్యుల సూచన మేరకు ప్రస్తుతం ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గురువారం నాటి రాష్ట్ర క్యాబినెట్ సమావేశానికి పవన్ కళ్యాణ్ హాజరు కాలేకపోచ్చని అధికారులు భావిస్తున్నారు. పవన్ కళ్యాణ్ అస్వస్థతకు గురయ్యారని తెలుసుకున్న జనసైనికులు, అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నారు. జీవనవిధానంలో మార్పుల వల్ల స్పాండిలైటిస్ సమస్య వస్తుంది. మెడలో వెన్నెముక భాగంలో డిస్కుల మధ్య నరాలు ఉంటాయి. ఈ నరాల మధ్య ఎక్కువ ఒత్తిడి పడటం వల్ల, నరాలు ఒత్తుకోవటం వల్ల మెడనొప్పి, నడుం నొప్పి వస్తుంటుంది. తీవ్రమైన మెడనొప్పితో పాటు తల తిరగడం, తూలి పడిపోతున్నామనే భావన కలుగుతుంది. అంతేకాకుండా వాంతులు రావడం, వికారంగా అనిపించడం, మానసికంగా దిగులుగా ఉంటుంది. ఈ వ్యాధి ఎక్కువ ముదిరితే చేతికి సంబంధించిన కండరాలు కృశించి పోయే అవకాశం ఉంది. దీనివల్ల రక్తసరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. చేతుల్లో స్పర్శ తగ్గడం, ఆందోళన పడటం, బలహీనంగా ఉండటం, తరచూ తలనొప్పితో బాధపడటం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. క్రమంగా జీవన్మరణ సమస్యగా కూడా మారవచ్చు.

# గడపడగపకు కార్యక్రమం నిలిపివేత

అమరావతి,ఫిబ్రవరి 05, రిపబ్లిక్ న్యూస్ :- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్టు రాష్ట్ర ప్రణాళికా విభాగం ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్టు ప్రణాళికా విభాగం ముఖ్య కార్యదర్శి పీయుష్ కుమార్ ఉత్తర్వులు ఇచ్చారు. తొలుత పార్టీ తరఫున ఈ కార్యక్రమాన్ని చేపట్టిన వైకాపా.. అనంతరం దీన్ని ప్రభుత్వ కార్యక్రమంగా మార్చేసింది. ఎన్నికలకు ఏడాది ముందు ఈ కార్యక్రమాన్ని జగన్ ప్రభుత్వం చేపట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల అనంతరం నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాల విభాగం చర్యలు చేపట్టాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# జగన్ హయాంలో మద్యం అక్రమాలపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)దర్యాప్తు బృందం.. సీఐడీ చీఫ్ ద్వారా ప్రతి 15రోజులకోసారి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సిట్‌లో సభ్యులుగా ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ ఎస్పీ సుబ్బరాయుడు, అదనపు ఎస్పీ కొల్లి శ్రీనివాస్, సీఐడీ ఏఎస్పీ శ్రీహరిబాబు, డోన్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐ శివాజీని నియమించారు. సీఐడీ డీఐజీ ఆధ్వర్యంలోనే సిట్ పనిచేస్తుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. సిట్ బృందానికి పూర్తి అధికారాలు కల్పించారు. 2019 అక్టోబరు నుంచి 2024 మార్చి వరకు రాష్ట్రంలో మద్యం విక్రయాలకు సంబంధించి రూ.90వేల కోట్ల నగదు లావాదేవీలు జరిగాయన్నది అభియోగం. నగదు లావాదేవీలతో పాటు హోలో గ్రామ్‌ల వ్యవహారంలోనూ పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.

# పుణ్యస్నానం ఆచరించిన ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)
సరిగ్గా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ.. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు ప్రధాని మోదీ హాజరయ్యారు. ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ప్రధాని మోదీ అక్కడి నుంచి అరైల్ ఘాట్‌కు వెళ్లారు. అరైల్ ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహా కుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్నారు. అనంతరం గంగా, యమునా, సరస్వతి త్రివేణి సంగమంలో ప్రధాని మోదీ పుణ్యస్నానం ఆచరించారు. తిరిగి బోటులో ఆ ప్రాంతం నుంచి అరైల్ ఘాట్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత అరైల్ ఘాట్ నుంచి ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని.. అక్కడి నుంచి తిరిగి ఢిల్లీ బయల్దేరుతారు. మోదీ పర్యటన నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ నగరంతోపాటు కుంభమేళా దగ్గర భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇక జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా ఈ నెల 26న మహా శివరాత్రి రోజున ముగియనుంది. ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో పుణ్యస్నానాలు చేసేందుకు త్రివేణి సంగమానికి పోటెత్తారు భక్తులు. ప్రయాగ్‌రాజ్ ఘాట్లన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఇప్పటి వరకు 38కోట్ల మంది కుంభమేళాకు వచ్చినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. సామాన్యులతోపాటు అనేక మంది ప్రముఖులు కూడా ఈ కుంభమేళాకు హాజరవుతున్నారు.

# తెలంగాణలోనూ చికిత్సకు అనుమతి

(మొదటి పేజీ తరువాయి)
ఈ మేరకు రిఫరల్ ఆసుపత్రులను గుర్తించాలని ఎన్టీఆర్ వైద్య సేవ సీఈవోకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

తెలంగాణలో వైద్యం చేయించుకున్న పలువురు ఆంధ్రప్రదేశ్ ఉద్యోగులు, పెన్షనర్లు తమ తమ బిల్లులు రీయింబర్స్ కాక నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

రాష్ట్ర విభజన అనంతరం చాలామంది ఏపీ ఉద్యోగులు హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని 9, 10 షెడ్యూల్ సంస్థల ఉద్యోగులు కూడా హైదరాబాద్‌లోనే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఇక నుండి తెలంగాణ డీఎంఈ గుర్తించిన ఆసుపత్రుల్లో ఏపీ ఉద్యోగులు చికిత్స చేయించుకునేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

# డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు చేయండి

(మొదటి పేజీ తరువాయి)
డిఫెన్స్ రంగం పరికరాల తయారీలో పెద్ద ఎత్తున పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు వస్తున్న నేపథ్యంలో కొన్ని యూనిట్లు ఏపికి వచ్చేలా సహకరించాలని కోరారు. కేంద్రం అందించిన సహకారంతో రాష్ట్ర రాజధాని అమరావతి పనుల పురోగతి, పోలవరం పనులు సాగుతున్న తీరును రాజ్ నాథ్‌కి తెలిపారు. ఈ భేటీకి కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని, శ్రీనివాస వర్మ, లావు శ్రీకృష్ణ దేవరాయలతో పాటు మరి కొందరు కేంద్ర మంత్రులు హాజరయ్యారు. ఈ భేటీలో మంత్రి లోకేష్, గత ప్రభుత్వాన్ని ఉద్దేశించి పలు అంశాలను కూడా ప్రస్తావించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అస్తవ్యస్తంగా మార్చిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులను దశలవారీగా ముందుకు తీసుకువెళ్తుంద న్నారు. గత ప్రభుత్వ హైడ్రోజన్ విధానాల వల్ల రాష్ట్రం రూ. 10 లక్షల కోట్ల అప్పులలో చిక్కుకుపోయిందన్నారు. కానీ ఇప్పుడు కేంద్రం రాష్ట్రానికి ఆక్సిజన్ అందిస్తోందని లోకేష్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో కేంద్రం సహకారాన్ని అందిస్తున్నందుకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ఏపీని అభివృద్ధి బాటలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు వివరించారు. ఈ భేటీ అనంతరం రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరమైన సహాయాన్ని ఇస్తామని లోకేష్‌కు హామీ ఇచ్చారు. మరోవైపు మంత్రి నారా లోకేష్ గూగుల్ క్లౌడ్ ఎండీ బిక్రమ్ సింగ్, కంట్రీ డైరెక్టర్ ఆశిష్‌తో విశాఖపట్నంలో గూగుల్ క్లౌడ్ ఏర్పాటుపై చర్చించేందుకు ఈరోజు ఉదయం ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖపట్నంలో డేటా సిటీ ఏర్పాటుకు సంబంధించిన కీలక అంశాలు చర్చకు వచ్చాయి. మంత్రి లోకేష్ ప్రభుత్వం తరపున గూగుల్ క్లౌడ్‌కు అవసరమైన అనుమతులు, భూ కేటాయింపులు, త్వరితగతిన నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. దీనికోసం ఏపీ ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు ఇప్పటికే చురుగ్గా పనిచేస్తోందని చెప్పారు. ఈ క్రమంలో విశాఖపట్నంలో గూగుల్ క్లౌడ్ డేటా సిటీ ఏర్పాటుకు సంబంధించి, కంపెనీ తక్షణమే ప్రాజెక్టును వేగవంతంగా అమలు చేయాలని ఆయన కోరారు. ఈ ప్రాజెక్ట్ పూర్తైతే విశాఖపట్నం ఐటీ రంగంలో కొత్త దిశలో దూసుకెళ్తుందని, తద్వారా రాష్ట్రంలో ఆర్థిక అభివృద్ధికి దోహదపడతుందని లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. దేవాలయాల్లో ఇతర మతాచారాలు పాటించేవారిని తప్పించడం సాధారణమనని అన్నారు. రాష్ట్రాభివృద్ధిలో భాగంగా పలువురిని కలుస్తాం. ఫీడ్ బ్యాంక్ తీసుకునేందుకే ప్రశాంత్ కిశోర్‌ను కలిశా. ఐదేళ్ల వైకాపా పాలనలో విద్యావ్యవస్థ దారుణంగా దెబ్బతింది. వైకాపా పాలనలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు తగ్గారు. ఐదేళ్లలో 45 లక్షల నుంచి 32 లక్షలకు పిల్లలు తగ్గిపోయారు' అని లోకేశ్ వివరించారు.

# విశాఖ కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్..

ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల కోరిక నెరవేరింది. ఏపీలో కొత్త రైల్వే జోన్ ఏర్పాటయింది. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా (సౌత్ కోస్ట్) రైల్వే జోన్ ఏర్పాటును భారత రైల్వే శాఖ ఖరారు చేసింది. విశాఖ రైల్వే డివిజన్ ను దక్షిణ కోస్తా రైల్వే జోన్ లో భాగం చేశారు. ప్రస్తుతం ఉన్న వాల్తేరు డివిజన్ ను విశాఖ డివిజన్ గా మారుస్తారు. విశాఖ డివిజన్ తో పాటు రాష్ట్రంలో ఉన్న విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లు దక్షిణ కోస్తా జోన్ లో ఉండనున్నాయి. అంతేకాదు సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో ఉన్న కొండపల్లి-మోటుమర్రి సెక్షన్ ను విజయవాడ డివిజన్ లో విలీనం చేయనున్నారు. విజయవాడ శివార్లలోని కొండపల్లి ప్రాంతం సికింద్రాబాద్ డివిజన్ లో భాగంగా ఉంది. ఇకపై ఈ సెక్షన్ ను విజయవాడ డివిజన్లో భాగంగా పరిగణిస్తారు. సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ను మొత్తం 410 కిలోమీటర్ల పరిధిలో ఏర్పాటు చేయబోతున్నారు. కొత్త ప్రత్యేక జోన్ ఏర్పాటుతో ఏపీలో రైల్వే సేవలు మరింత మెరుగు పడనున్నాయి. ప్రాంతీయ ప్రయాణికుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రవాణా వ్యవస్థను మరింత సమర్థవంతంగా తయారు చేయనున్నారు.

# స్థానిక సంస్థలకే అనుమతుల అధికారం

అమరావతి,ఫిబ్రవరి 05, రిపబ్లిక్ న్యూస్ :-
ఏపీలో భవన నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వం నూతన మార్గదర్శకాలను విడుదల చేసింది. సెల్ఫ్ సర్టిఫికేషన్ స్కీమ్ కింద భవన నిర్మాణ అనుమతులపై ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. తాజా మార్గదర్శకాల ప్రకారం ఇకపై రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పట్టణ ప్రాంత స్థానిక సంస్థలే అనుమతులు ఇవ్వనున్నాయి. సీఆర్డీఏ మినహా అన్ని ప్రాంతాల్లో అనుమతులు జారీ చేసే అధికారాన్ని అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీల పరిధి నుంచి పట్టణ ప్రాంత స్థానిక సంస్థలకు ప్రభుత్వం బదిలీ చేసింది. 300 చదరపు మీటర్లు మించని నిర్మాణాలకు స్వయంగా యజమానులే ప్లాన్ ధ్రువీకరించి దరఖాస్తు చేసేలా చట్టంలో మార్పులు చేశారు. ఆర్కిటెక్టులు, ఇంజినీర్లు, టౌన్ ప్లానర్లు కూడా దరఖాస్తు చేసేలా అవకాశం కల్పించింది. అలాగే లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్లు కూడా ఇంటి ప్లాన్‌ను ధ్రువీకరించి అప్ లోడ్ చేసే అవకాశం ఉంది. అయితే కేవలం నివాస భవనాలకు మాత్రమే ప్రభుత్వం ఈ వెసులుబాటు కల్పించింది. ఈ మేరకు పోర్టల్‌లో ప్లాన్ అప్‌లోడ్ చేసేందుకు నిబంధనలను సరళతరం చేసింది. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగాన్ని మరింతగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా భవన నిర్మాణ అనుమతుల కోసం సెల్ఫ్ సర్టిఫికేషన్ ప్రక్రియను ప్రవేశపెట్టారు. ఆన్ లైన్ బిల్డింగ్ పర్మిషన్ సిస్టంలో ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా సంబంధిత భవనాల యజమానులపై కఠిన చర్యలు ఉంటాయని పేర్కొంది. ఈ మేరకు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్ మార్గదర్శకాలను విడుదల చేశారు.

# రాష్ట్రపతి పట్ల సోనియా వ్యాఖ్యలు

# ప్రివేలజ్ నోటీసు ఇచ్చిన 21మంది ఎంపిలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి5: బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా కొనసాగుతున్నాయి.. అధికార, విపక్షపార్టీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి.. అయితే.. పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగం తర్వాత కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి.. ఈ వ్యాఖ్యలపై జాతీయ రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి. బీజేపీ సహా ఎన్డీఏ పార్టీలు సోనియా గాంధీని తీవ్రంగా విమర్శిస్తున్నాయి. సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలపై 21 మంది బిజెపి ఎంపీలు పార్లమెంటులో ప్రివిలేజ్ నోటీసు ఇచ్చారు. ఈ సంఘటన తర్వాత, రాష్ట్రపతి గిరిజన వర్గానికి చెందినవారు కాబట్టి ఆమెను కాంగ్రెస్ సహించలేకపోతోందన్న ఆరోపణలు వస్తున్నాయి. దేశంలోని అత్యున్నత పదవిలో ఒక సాధారణ, పేదచ గిరిజన మహిళను సహించడంలో, గౌరవించడంలో కాంగ్రెస్ ఉన్నత వర్గాలకు అసౌకర్యంగా ఉందని బిజెపి, ఇతర ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు విమర్శిస్తున్నాయి.. అయితే, కాంగ్రెస్ దీనిని బిజెపి కుట్రగా అభివర్ణించింది. వాస్తవానికి బడ్జెట్ సమావేశాలు.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగంతో ప్రారంభమయ్యాయి.. రాష్ట్రపతి ముర్ము ప్రసంగంపై సోనియా గాంధీ మీడియా వేదికగా స్పందిస్తూ..' రాష్ట్రపతి చివరి నాటికి చాలా అలసిపోయారు.. ఆమె మాట్లాడలేకపోయారు.. పూర్ ఉమెన్' అంటూ పేర్కొన్నార. సోనియా గాంధీ చేసిన ఈ వ్యాఖ్యల తర్వాత గందరగోళం చెలరేగింది. సోనియా గాంధీ ప్రకటన తర్వాత, రాష్ట్రపతి భవన్ ఒక పత్రికా ప్రకటన విడుదల చేసింది.. సోనియా గాంధీ ఆ వ్యాఖ్యలను అవమానకరమైనదిగా, రాష్ట్రపతి పదవి గౌరవానికి హాని కలిగించేదిగా అభివర్ణించింది. సత్యం కంటే గొప్పది ఏదీ లేదని రాష్ట్రపతి భవన్ పేర్కొంది.. రాష్ట్రపతి ఏ సమయంలోనూ అలసిపోయినట్లు కనిపించలేదు. నిజానికి, ఆమె తన ప్రసంగంలో చేసినట్లుగా, అణగారిన వర్గాలు, మహిళలు, రైతుల కోసం మాట్లాడటంలో ఎప్పుడూ అలసిపోమని ఆమె నమ్ముతారు.. ఈ నాయకులకు హిందీ వంటి భారతీయ భాషల జాతీయాలు, ఉపన్యాసాలు తెలియకపోవచ్చు.. అందువల్ల వారు తప్పుడు అభిప్రాయాన్ని ఏర్పరచుకున్నారని రాష్ట్రపతి కార్యాలయం విశ్వసిస్తోంది. ఏదేమైనా, ఇలాంటి వ్యాఖ్యలు చెడు అభిరుచి గలవి.. దురదృష్టకరం, పూర్తిగా ఆమోదయోగ్యం కానివి.. అంటూ పేర్కొంది. కాంగ్రెస్ రాజకుటుంబం రాష్ట్రపతిని అవమానించేలా వ్యవహరించిందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. గిరిజనుల గురించి కాంగ్రెస్ ఏమనుకుంటుందో మరోసారి చూపించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును పూర్ ఉమెన్ అని పిలిచి సోనియా గాంధీ గిరిజనులను అవమానించారు.. అంటూ మోదీ పేర్కొన్నారు. జూలై 2024లో.. లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ అధిర్ రంజన్ చౌదరి రాష్ట్రపతి ద్రౌపది ముర్మును రాష్ట్రపత్ని అంటూ సంబోధించారు. ఆమెను 'రాష్ట్రపత్ని' అని సంబోధించినప్పుడు సభ లోపల, వెలుపల తీవ్ర గందరగోళం చెలరేగింది. ఆ సమయంలో కూడా, ముర్ము గిరిజన సమాజం నుంచి వచ్చారని? అందుకే కాంగ్రెస్ ఆమెను ఉద్దేశ్య పూర్వకంగా అవమానిస్తోందని బిజెపి ఆరోపించింది. అధిర్ రంజన్ చౌదరిపై చర్యలు తీసుకోవాలని బిజెపి డిమాండ్ చేసింది.. అతని ప్రకటన గిరిజన సమాజంలోని అత్యున్నత స్థాయి మహిళను అవమానించిందని పేర్కొంది. అయితే, చౌదరి తన పేలవమైన హిందీని ఉటంకిస్తూ క్షమాపణలు చెప్పారు.. కానీ అతని నేపథ్యం కారణంగా కాంగ్రెస్ ఇలా తరచూ చేస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి..

# ఆంధ్ర రాష్ట్రం లో కూడా వెంటనే కులగణన చేపట్టాలి

**-కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ లో కుల గణన చేపట్టడం దేశానికి ఆదర్శం**

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఎస్సీ సెల్ చైర్మన్ ఎండ్లూరి లాజరస్..**



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 05(రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో కూటమి ప్రభుత్వం వెంటనే కులగణన చేపట్టాలని కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఎస్సీ సెల్ చైర్మన్ ఎండ్లూరి లాజరస్ ఒక ప్రకటన లో తెలిపారు.తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యం లో కులగనన చేపట్టడం భారత దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. తద్వారా రాష్ట్రం లో వెనుకబడిన వర్గాల సంఖ్య తేల్చాలని కూటమి ప్రభుత్వాన్ని ఆయన డిమాండు చేశారు.ఇదో చారిత్రాత్మకమైన ఘట్టం.ఈ సర్వే యావత్ భారతావనికి దిక్సూచి. దేశ భవిష్యత్ కోసం రాహుల్ గాంధీ దూర దృష్టికి ఇదొక నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్రం లో జనాభాలో 56 శాతం బీసీ లు,17 శాతం ఎస్సీ లు, 10 శాతం ఎస్టీ లు అంటే దాదాపు 90శాతం వెనుకబడిన ,బలహీన వర్గాల ప్రజలే ఉండడం విస్మాయపరచిన విషయమన్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో కూడా ఇదే పరిస్థితి ఉంటుందని నమ్ముతున్నమనిఆ ఆయన అన్నారు.మన రాష్ట్రం లో కూడా కూలగణన చేపట్టి ఐదున్నర కోట్ల రాష్ట్ర జనాభాలో వెనుకబడిన వర్గాల సంఖ్య తేల్చాలన్నారు.బలహీన వర్గాల ప్రజలు ఎంత మంది ఉన్నారో లెక్కలు తీసి మనమెంతో మనకంత అన్నట్లుగా రాజకీయ,విద్య,సామాజిక , ఉద్యోగాలలో వారి వాట వారికి దక్కే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.జనాభా ప్రాతిపదికన న్యాయంగా రిజర్వేషన్లు అమలు కావాలి అని అన్నారు.

ఎలాంటి కుట్రలకు తావు లేకుండా ఏపీ లో కూడా వెంటనే కూలగనన చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ఆయన డిమాండ్ చేశారు.

# కబ్జాలపై ఎవరినీ ఉపేక్షించం

### - జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత -త్వరలో 3 సూపర్ సిక్స్ పథకాలు అమలు

### - జిల్లాలో తాగునీటి కల్పనకు అధిక ప్రాధాన్యం : మంత్రి సవిత

కడప ఫిబ్రవరి 5 (రిపబ్లిక్ న్యూస్)




జిల్లాలో జరిగిన భూ కబ్జాలపై విచారణ చేపడుతున్నామని, ఎవరినీ ఉపేక్షించేది లేదని జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. రాబోయే వేసవి దృష్ట్యా జిల్లాలో తాగునీటి కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, రైతులకు ఆర్థికసాయం పథకాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు. కలెక్టరేట్ల లో మంగళవారం జరిగిన డీఆర్సీ సమావేశం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. సమావేశంలో జిల్లాలో చేపట్టబోయే అభివృద్ధి పనులపైనా, పలు సమస్యలపైనా చర్చించామన్నారు. శాఖల వారీగా చేపట్టిన అభివృద్ధి పనుల ప్రగతిపైనా సమీక్షించామన్నారు. ముఖ్యంగా రాబోయే వేసవి దృష్ట్యా కడపలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ సొంత నియోజక వర్గం పులివెందుల పట్టణంలో తీవ్ర తాగునీటి కొరత ఏర్పడిందన్నారు. ఎన్డీయే పాలనలో పులివెందు వాసులకు తాగునీటి కష్టాలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాతో పాటు రాష్ట్రంలోనూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నామన్నారు. ఇప్పటికే అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని, మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత ఇసుక అందజేస్తున్నామని తెలిపారు. జగన్ రెడ్డి చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేశామన్నారు. రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ పనిచేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా 16 వేలకు పైగా టీచర్ పోస్టుల భర్తీకి త్వరలో మెగా డీఎస్సీ నిర్వహించబోతున్నామన్నారు. దీనిలో భాగంగా 26 జిల్లాల్లోనూ ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ప్రారంభించామన్నారు. దేశంలో ఏరాష్ట్రంలోనూ లేనివిధంగా పెన్షన్లను రూ.4 వేలు అందజేస్తున్నామన్నారు.

**త్వరలో 3 సూపర్ సిక్స్ పథకాలు**

త్వరంలో మూడు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, రైతులకు ఆర్థిక సాయం పథకాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు కాబోతున్నాయన్నారు. ప్రధాని నరేంద్రమోడి ఆశీర్వాదంతో విశాఖ ఉక్కు పరిశ్రమకు ఊపిరొచ్చిందన్నారు. రాజధాని అమరావతి, పోలవరం పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయన్నారు. రాష్ట్రమంతా రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. ఇలా రాష్ట్రమంతటా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.

**కబ్జారాయుళ్లను ఉపేక్షించం**

జిల్లాలో వేల ఎకరాల్లో భూములు అన్యాక్రాంతయ్యాయని, కబ్జాలపై విచారణ సాగుతోందని, ఆక్రమణలకు పాల్పడేవారు ఎంతటివారైనా ఉపేక్షించేదిలేదని మంత్రి సవిత స్పష్టంచేశారు. గత ప్రభుత్వ హయాంలో కడపలో కబ్జాలకు అంతేకుండా పోయిందన్నారు. ప్రభుత్వ భూములు, అటవీ భూములను కబ్జాలు చేశారన్నారు. తమ ప్రభుత్వం కబ్జాలపై కఠినంగా వ్యవహరిస్తోందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రమంతంటా రెవెన్యూ సదస్సులు నిర్వహించామన్నారు. ఈ సదస్సుల్లో వచ్చిన వినతులకు పరిష్కారాలు సైతం చూపుతున్నామన్నారు. కడప జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు 12,425 వినతులు రాగా, వాటిలో 3,884 దరఖాస్తులకు పరిష్కారాలు చూపామన్నారు. మిగిలిన అర్జీలకు త్వరలో పరిష్కారాలు చూపుతామని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాసనసభ్యులు ,ఎమ్మెల్సీ లు, మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు..

# అంకితభావంతో పనిచేయాలి

### - ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవ రెడ్డి

బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 5, (రిపబ్లిక్ న్యూస్):- అధికారులు విధుల పట్ల అంకిత భావంతో పనిచేయాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పలువురు అధికారులు ఆలస్యంగా రావడం, మరికొందరు సమావేశానికి హాజరు కాకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు నెలలకు ఒకసారి జరిగే సాధారణ సర్వసభ్య సమావేశానికి కూడా అధికారులు సక్రమంగా హాజరు కాకపోతే మీరు ఏ విధంగా పనులు చేస్తారని ఆయన మండిపడ్డారు. కొంతమంది అధికారులు ఎన్నిసార్లు చెప్పినా వారి పద్ధతి మార్చుకోవడం లేదని మరోసారి ఇలాగే జరిగితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. గత సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను ఎంతవరకు పరిష్కరించారో అధికారులు చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన అన్నారు. కానీ కొంతమంది అధికారులు బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నారని అలాంటి వారి వివరాలు సేకరించాలని ఎంపీడీవో దస్తగిరిని ఆయన ఆదేశించారు. అనంతరం అధికారులు శాఖల వారీగా వారి ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. ఈ క్రమంలో పార్నపల్లె గ్రామ సర్పంచ్ షబ్బీర్ అహ్మద్, ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డిలు మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడేల ఉపాధి పనులు చేపట్టాలని అలా కాకుండా ఎక్కడెక్కడో ఉపయోగం లేని కాలువలు తీస్తున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే పార్నపల్లె గ్రామంలోని ఉర్దూ పాఠశాల అస్తవ్యస్తంగా ఉందని వాటిపై విద్యాశాఖ అధికారులు దృష్టి సారించాలని వారు సూచించారు. వారితోపాటు భోజనం ఎంపీటీసీ పుష్పావతి మాట్లాడుతూ గతంలో చేపట్టిన పంచాయితీ రాజు పనులకు నెలలు గడిచిన బిల్లులు అందలేదని వీటి పైన స్థానిక అధికారులు ఒకరిపై ఒకరు చెప్పుకుంటున్నారని ఆమె సభ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఎంపీపీ సూచించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ పద్మావతి, ఎంపీడీవో దస్తగిరి, మండల ఉపాధ్యక్షుడు రాగల రమణ, వివిధ గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# రహదారులను పరిశుభ్రంగా ఉంచాలి

### - నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు






**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 05 (రిపబ్లిక్ న్యూస్)** నగరంలో రహదారులతో పాటు ఇరువైపులా పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన 19వ వార్డు జోహరపురం రహదారి, చంద్రశేఖర్ నగర్, సరస్వతి నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, పలు రహదారి, మురుగు కాలువల సమస్యల ప్రదేశాలను పరిశీలించారు. అంతకన్నా ముందు కొండయ్యగేట్, గాంధీనగర్, ధర్మపేట కాలనీల్లో పారిశుద్ధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. అలాగే కొండారెడ్డి బురుజు సమీపంలోని అన్న క్యాంటీన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రహదారులపై పరిశుభ్రత పనులను చేపట్టాక, వెంటనే వ్యర్థాలను అక్కడి నుండి తరలించాలని సూచించారు. మురుగు కాలువల్లో పూడికతీత పనులు మరింత పకడ్బందీగా నిర్వహించాలని, ఏ కాలనీలో జాప్యం చేయకుండా చూడాలని ఆదేశించారు. అన్న క్యాంటీన్ల వద్ద శుభ్రత పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజారోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య తనిఖీదారుడు హుస్సేన్, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

# ఎస్పీని కలిసిన నగరపాలక కమిషనర్



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 05(రిపబ్లిక్ న్యూస్)** జిల్లా నూతన ఎస్పీ విక్రాంత్ పాటిల్‌ను నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీకి కమిషనర్ పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు.

# కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను కలిసిన ఎం.పి బస్తిపాటి నాగరాజు



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 05(రిపబ్లిక్ న్యూస్)** కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు బుధవారం ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిశారు.. పార్లమెంటు లో జరుగుతున్న కేంద్ర బడ్జెట్ సమావేశాలలో పాల్గొంటున్న ఎం.పి. రాజ్ నాథ్ సింగ్ ఇంట్లో ఆయనను కలిసి శాలువాతో సత్కరించారు... ఈ సందర్భంగా కర్నూలు జిల్లా అభివృద్ధికి సహకరించాలని కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను ఎం.పి నాగరాజు కోరారు..

# 7 న జిల్లా స్థాయి నెట్ బాల్ ఎంపిక పోటీలు

**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 05(రిపబ్లిక్ న్యూస్)** ఈ నెల 7 వ తేదీన జిల్లా స్థాయి అండర్ 18 బాల బాలికల విభాగంలో నెట్ బాల్ ఎంపిక పోటీలను సిల్వర్ జూబ్లీ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు జిల్లా సంఘం అధ్యక్షుడు నాగేశ్వర బాబు బుధవారం తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఫిబ్రవరి 15 నుంచి 16 వరకు ఈస్ట్ గోదావరి జిల్లా రావులపాలెం లో జరగబోయే పదవ రాష్ట్ర స్థాయి జూనియర్ నెట్ బాల్ పోటీలలో జిల్లా తరపున ప్రతినిత్యం వహిస్తారని ఆయన తెలిపారు.పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు 50 రూపాయల ప్రవేశరుస్తున్న చెల్లించి నేరుగా ఎంపిక పోటీలల హాజరు కావచ్చు అన్నారు.మరిన్ని వివరాలకు 9393855460, 9160777876 ఫోన్ నెంబర్ లకు సంప్రదించవచ్చు అన్నారు .

# శ్రీ మారెమ్మ అవ్వను దర్శించుకున్న వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి పి.మురళీ మోహన్ రెడ్డి



**కోసిగి : ప్రతినిధి ఫిబ్రవరి 05 (రిపబ్లిక్ న్యూస్)** కోసిగి ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు కోసిగి మండలం సజ్జలగుడ్డంలో వెలసిన మారెమ్మ అవ్వ,శ్రీ ద్యావమ్మ అవ్వ దేవర మహోత్సవంనకు బుధవారం వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి పి.మురళీ మోహన్ రెడ్డి హాజరై,అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు.ఆనంతరం గ్రామనాయకులు మురళీరెడ్డిని శాలువా కప్పి, పూలమాలలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ 30 లక్షలతో ఓంకారం రోడ్డు మరమ్మతులు

### 25 శాతం పనులు పూర్తికాని వర్కులను రద్దు

### ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీధర్ రెడ్డి




రోడ్డు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఈ ఈ శ్రీధర్ రెడ్డి

**బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 5 (రిపబ్లిక్ న్యూస్).:** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఓంకార క్షేత్రం అధికారులు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా ఆదేశాల మేరకు రూ 30 లక్షలతో ప్యాచ్ వర్క్ నిర్మాణ పనులు చేపట్టినట్లు ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ వర్క్ 25 శాతం కూడా పూర్తి కానందువల్ల పాత టెండర్లు రద్దుచేసి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ రహదారి తో పాటు నంద్యాల జిల్లాలోని ఇంజేడులో వంతెన నిర్మాణం, బ్రాహ్మణ కోట్కూరు బ్రిడ్జి నిర్మాణ పనులు 25 శాతం పూర్తికానంద వల్ల వాటిని రద్దు చేయడం జరిగిందని చెప్పారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టితో మహాశివరాత్రి సందర్భంగా ఓంకార క్షేత్రానికి వచ్చే యాత్రికుల కోసం రోడ్డు మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ పనులను అతి త్వరలో పూర్తి చేస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో క్లాస్ వన్ కాంట్రాక్టర్ కే మహేంద్ర నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

# రహదారిలో ప్రమాద బాధితులకు సహాయం చేయడం మనందరి బాధ్యత

## డిటిసి ఎస్ శాంత కుమారి



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 05 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూల్ నగరంలోని 36వ, జాతీయ రోడ్డు మాసోత్సవాలు 20వ, రోజు కొనసాగుతున్నాయి, ఈ కార్యక్రమం డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంత కుమారి ఆదేశాల మేరకు, ఆర్టీవో ఎల్ భరత్ చావన్ పర్యవేక్షణలో, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కే రవీంద్రబాబు, ఎం వి సుధాకర్ రెడ్డి ల ఆధ్వర్యంలో బుధవారం కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాల లోనీ, పాత లెక్చలర్ గ్యాలరీలో రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా (గుడ్ సమారిటన్) అనే కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఎంహెచ్వో డాక్టర్ శాంతి కళ, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, కర్నూల్ ట్రాఫిక్ సిఐ మన్సరుద్దీన్ లు హాజరయ్యారు, ఈ సందర్భంగా ( గుడ్ సమారిటన్ ) అంటే ఆపదలో ఉన్న వ్యక్తికి సహాయం చేసే వ్యక్తి అని అర్థం, ఈ అంశంపై డిటిసి ఎస్ శాంతకుమారి, ఆర్టీవో ఎల్ భారత్ చవాన్ లు మాట్లాడుతూ, డాక్టర్లకు హాస్పిటల్లో ఉన్న రోగుల బంధువులకు వివరించలని, కర్నూల్ లోని పలు ప్రైవేట్ హాస్పిటల్ ల డాక్టర్లకు తెలియజేశారు. అవి ఏమనగా రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు సంఘటన స్థలంలో ఉన్న ఎవరైనా సరే సహాయకుడు బాధ్యతగా అంబులెన్స్ ను పిలిపించి హాస్పిటల్ కు తరలించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రహదారి ప్రమాదాల్లో గంటకు ఒకరు, ఇద్దరు చొప్పున బలి అవుతున్నారు. రహదారి పైన ప్రమాదం జరిగినపుడు, ప్రమాద బాధితులను రక్షించడంలో మొదటి 60 నిమిషాలు ప్రమాద తీవ్రతను తగ్గించడానికి, మరియు మరణాలు తగ్గించడానికి చాలా కీలకమైనవి. రహదారి ప్రమాదం జరిగిన వెంటనే ఆ ప్రాంతంలో సంచరిస్తున్న వారెవరైనా బాధితులకు సహాయం చేసి హాస్పిటల్ కు తీసుకువెళ్ళటానికి సంకోచిస్తారు. సహాయం చేసిన వారిని కూడా మెడికో లీగల్ కేసులో భాగంగా పోలీసులు, హాస్పిటల్ సిబ్బంది ఇబ్బంది పెడతారనే భయంతో చాలా మంది సహాయం చేయడానికి కూడా సంకోచిస్తారు. రహదారి ప్రమాదాల్లో సహాయం చేసే వారికి రక్షణ కల్పించడానికి భారత ప్రభుత్వం నూతన చట్టం తెచ్చిందని వారు అన్నారు, ప్రాణాంతక రహదారి ప్రమాదాలలో, క్షతగాత్రులను గోల్డెన్ అవర్ సమయంలో ఆసుపత్రి లేదా ట్రామా కేర్ సెంటర్ కు తరలించి, తగిన చికిత్సను అందించడం ద్వారా, ప్రాణాలను కాపాడిన, ప్రాణదాతలకు, ప్రభుత్వం ద్వారా 5 వేల నగదు మరియు సర్టిఫికేట్ అందించబడుతుందనీ తెలిపారు. ఈ స్కీము అక్టోబరు 15, 2021 నుండి మార్చి 21, 2026 వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఎంపిక విధానం, క్షతగాత్రులను రక్షించిన ప్రాణదాత, సంఘటన వివరాలను సమీప పోలీస్ స్టేషన్లో లో తెలియపర్చాలి. సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారి ( సి.ఐ. లేదా ఎస్.ఐ ) ప్రాణదాత యొక్క పేరు, మొబైల్ నెంబరు, అడ్రసు ప్రమాదం జరిగిన ప్రదేశం, సమయం మరియు తేది, క్షతగాత్రుల ప్రాణాలను కాపాడిన విధానం మొదలగు వివరాలతో ప్రాణదాతకు రశీదు ఇవ్వడం జరుగుతుంది. అంతేకాకుండా, అట్టి రశీదు కాపీని జిల్లా కలెక్టర్, కర్నూలు చైర్మన్ పరిశీలన కమిటీకి పంపబడుతుంది. ఈ కమిటీలో కర్నూలు జిల్లా పోలీస్ కమీషనర్ / జిల్లా ఎస్పీ, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, జిల్లా ఉప రవాణా కమీషనర్ (సభ్య కార్యదర్శి) సభ్యులుగా ఉంటారు. ఒకవేళ ప్రాణదాత క్షతగాత్రులను నేరుగా ఆసుపత్రిలో చేర్పించి, సమయాభావం వలన సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వకపోతే, సంబంధిత ఆసుపత్రి యాజమాన్యం పోలీస్ స్టేషను సమాచారం ఇవ్వాలి. సమాచారం అందుకున్న పోలీసు అధికారి, ప్రాణదాతకు రశీదు పంపడంతో పాటు పరిశీలన కమిటీకి రశీదు కాపీని పంపాలి. జిల్లా స్థాయి కమిటీ, ధరఖాస్తును పరిశీలించి, ఆమోదించిన ధరఖాస్తులను ధరఖాస్తులను రూ. 5,000/- ల నగదు అవార్డు మరియు సర్టిఫికేట్ కొరకు రవాణా కమీషనర్, ఆంధ్రప్రదేశ్ కు పంపబడుతాయి, రవాణా కమీషనర్, ఆంధ్రప్రదేశ్ ద్వారా ప్రాణదాత అకౌంట్లో లో నేరుగా డబ్బులు ఆన్లైన్ ద్వారా జమ చేయబడతాయి, ఒకవేళ ప్రాణదాత ఒకే సమయంలో ఒకరికన్నా ఎక్కువమంది ప్రాణాలు కాపాడితే రూ? 5,000/- లు నగదు మాత్రమే ఇవ్వబడును. ఒకవేళ ఒకరికన్నా ఎక్కువమంది ప్రాణదాతలు, ఒక వ్యక్తి యొక్క ప్రాణం కాపాడితే నగదు ప్రోత్సాహకం సమంగా పంచబడుతుంది. ఒకవేళ ఒకరికన్నా ఎక్కువమంది ప్రాణదాతలు ఒకరికన్నా ఎక్కువమంది క్షతగాత్రులను ఒకే ప్రమాదంలో కాపాడితే ప్రతి ఒక్క ప్రాణదాతకు గరిష్టంగా రూ.రూ.5,000/- లు బహుమతి / ప్రోత్సాహకం అందించబడుతుంది. నగదు బహుమతితో పాటు ప్రతి ప్రాణదాతకు ప్రభుత్వ అభినందన పత్రం అందజేయబడుతుందనీ డిటిసి ఎస్ శాంత కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో






డిఎంహెచ్ఓ, పి శాంతి కళ, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కే వెంకటేశ్వర్లు, సిఎస్ఆర్ఎమ్ఓ, డాక్టర్ బి వి రావు, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ భాస్కర్ రెడ్డి, రోడ్డు భద్రత వైద్యశాఖ అధికారి, డాక్టర్ జెషాన్ అహ్మద్, కర్నూల్ ట్రాఫిక్ సిఐ మన్సూరుద్ధిన్ ఎంవిఐ లు కే రవీంద్ర కుమార్, ఎం వి సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ ఎంవిఐ లు వి బాబు కిషోర్, ఎన్ గణేష్ బాబు, ఆర్టిఏ కానిస్టేబులు, విజయ భాస్కర్, చలపతి, హెూంగార్డులు, కర్నూల్ ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు, సిబ్బంది, ప్రవేట్ హాస్పిటల్స్ మేనేజ్మెంట్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కేంద్రం తీరని అన్యాయం చేసింది

### ఎం.గోపాల్,రైతుసంఘం తాలూకా అధ్యక్షులు,సిపిఐ మండల కార్యదర్శి

**కోసిగి : ప్రతినిధి ఫిబ్రవరి 05(రిపబ్లిక్ న్యూస్)** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అనుబంధ సంఘాలు రైతు సంఘం,కౌలు రైతుసంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతులకు బడ్జెట్ సమస్యలపై పిలుపు మేరకు బుధవారం రైతుసంఘం తాలూకా అధ్యక్షులు సిపిఐ మండల కార్యదర్శి ఎం.గోపాల్ ఆధ్వర్యంలో స్థానిక రిజిస్ట్రార్ కార్యాలయం ప్రాంతంలో మోడీ దిష్టిను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఎం. గోపాల్ మాట్లాడుతూ రైతులకు కేంద్రం ప్రవేశపెట్టిన తీరిని అన్యాయంగా చేసిందని,అన్నదాత విషయంలో మోడీ ప్రభుత్వం క్రూరంగా వ్యవహరించింది. రైతులకు పంట రుణాలు ఊసే ఎత్తలేదు. కనీస మద్దతు లేదు.వ్యవసాయానికి రంగానికి కుదింపు సరిపెట్టుకున్నారు. రైతుల సమస్యలపై విస్మరిస్తూ దేశంలో కార్పొరేటర్లు లబ్ధి చేకూర్చగలగే విధంగా ఈ బడ్జెట్ ఉందన్నారు.స్వామినాథ్ కమిషన్ సిఫార్సులు ప్రకారం డిమాండ్ ను మోడీ ప్రభుత్వం ఎక్కడ ప్రవేశ



పెట్టలేదని అన్నారు.రైతులకు వ్యవసాయ కార్మికులకు సాగుతరులకు అందించేందుకు బడ్జెట్లో ఏమి లేదు. రైతులకు బ్యాంకులు తీసుకున్న పంట రుణాలు డిమాండును పరిష్కరించే విధంగా ఏమి ప్రకటించే విధంగా లేదన్నారు.అప్పులు తీసుకున్న రైతులు తీర్చలేక రోజుకి కనీసం 30మందిపై దాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.కానీ ప్రధానమంత్రి నోరు మెదపలేదు.అలాగే ప్రధానమంత్రి ఫజల్ బీమా ఏజన్ ఏ టెంపుల్ లోను కోత విధించింది.కానీ దేశంలోనూ రైతు లేనిదే రాజ్యం లేదు. అయితే ఇలాంటి వాళ్ల భారతదేశంలోనూ పంట పండించకపోతే దేశమే తలక్రిందలు అవుతుందన్నారు. రైతులను ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం చాలా చిన్నచిన్న చూపు చూస్తున్నారు. భారతదేశంలో ప్రతి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగస్తులు,ప్రభుత్వ ఉద్యోగస్తులు 58 సంవత్సరాల తర్వాత రిటైర్మెంట్ అవుతున్నారు.వీళ్లకు కొన్ని లక్షల రూపాయలు గ్రాంట్ ఇస్తున్నారు. అదేవిధంగా నెలకు కొన్ని వేల రూపాయలు పించన్ కల్పిస్తున్నారు. రైతుకు మాత్రం చిన్నతనం నుంచి వయసుపైపడే వరకు సేద్యం చేస్తున్నారు. ఇలాంటి రైతుకు కూడా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి, రైతులకు నెలకు రూ.10వేలు పింఛను సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్దఎత్తున రైతుసంఘాలు, రైతులు,కార్మికులను కలుపుకుని సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిహెచ్ పిఎస్ మండల కార్యదర్శి ఓంకార్ స్వామి,రైతులు భీమయ్య,సేకప్ప,హుసేని,ఈరన్నలు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమాభివృద్ధి కి కృషి, "దివ్యాంగుల కృతజ్ఞత ర్యాలీ" కి సహకరిస్తా

### - ఎంఎల్ఏ బి వి జయనాగేశ్వర రెడ్డి.

ఎమ్మిగనూరు: ఫిబ్రవరి 5 (రిపబ్లిక్ న్యూస్) బుధవారం ఎమ్మిగనూరు మున్సిపల్ కార్యాలయంలో మల్లేల గ్రూప్స్ అధినేత, సామాజిక వేత్త, రాష్ట్ర వికలాంగుల సంక్షేమ సంఘాల గౌరవాధ్యక్షులు, డాక్టర్ మల్లేల ఆల్ఫ్రెడ్ రాజు అధ్యక్షతన రాష్ట్ర "దివ్యాంగుల సాధికారత ఫోరం" డిఈఎఫ్ అధ్యక్షులు బి సి నాగరాజు మరియు జేఏసీ కార్యవర్గ సభ్యులు కలిసి రాష్ట్ర



వ్యాప్తంగా దివ్యాంగులు అందరూ కలిసి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు సంబంధించిన మూడు వేల పెన్షన్ ను ఆరు వేలకు పెంచినందుకు అలాగే మిగతా హామీలను అమలు చేస్తామని చెప్పినందుకు కర్నూలు జిల్లా, ఆలూరు నియోజకవర్గం నుంచి ఆలూరు టూ అమరావతి వరకు "ఎన్డీఏ కూటమి కి ధన్యవాదాలు తెలుపుకునేందుకు" దివ్యాంగుల కృతజ్ఞత ర్యాలీ" చేపట్టబోతున్నట్లు కావున ఎన్డీఏ కూటమి భాగస్వాములైన టిడిపి జాతీయ అధ్యక్షుడు, ముఖ్య మంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని, జనసేన పార్టీ అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారిని మీ సమక్షంలో కలిసి మా దివ్యాంగుల సమాజం కృతజ్ఞతలు తెలియజేసుకునేందుకు తగిన సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించి తప్పకుండా దివ్యాంగుల సంక్షేమాభివృద్ధి కి కృషి చేస్తానని అలాగే ఈ జిల్లా నుంచి సాగే "దివ్యాంగుల కృతజ్ఞత ర్యాలీ" కి సహకరిస్తూ ఎన్డీఏ కూటమి నేతలను కలిపిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఈఎఫ్ కార్యవర్గ నాయకులు యు వీరేష్, ఎస్. వెంకటేష్, ఈ. రాజశేఖర గౌడ్, వి నర్సింహులు, రామదాస్, అటో భాషా మరియు వివిధ మండలాల నుంచి వచ్చిన వికలాంగులందరూ పాల్గొన్నారు.

# పెరిగిన విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు ఇల్లు అమ్మి...వలసలు పోవాలా ?

### రూ.3వేల నుండి రూ.30వేలకు కరెంటు బిల్లు - స్మార్ట్ మీటర్లు,పెరిగిన విద్యుత్ బిల్లులు రద్దు చేయాలి

### సూపరెండెంట్ ఇంజనీర్ కు వినతి పత్రం ఇచ్చిన పట్టణ పౌర సంక్షేమ సంఘం బృందం

**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 05(రిపబ్లిక్ న్యూస్)** ఒక నెలకు రూ.3వేల నుండి రూ.4వేలు వచ్చే విద్యుత్ బిల్లు స్మార్ట్ మీటర్లు బిగించాక రెండు నెలలు రూ.60వేలకు పైగా విద్యుత్ విల్లు వచ్చింది.ఇదేమి న్యాయం అంటూ నెల రోజులుగా విద్యుత్ అధికారుల చుట్టూ తిరిగిన ఇది అంతే మేమేం చేయలేమని సంబంధిత విద్యుత్ శాఖా ఇంజనీర్లు సమాధానం చెప్పారు.రూ.3వేల నుండి రూ.30వేలకు కరెంటు బిల్లు పెరిగితే చేతివృత్తులు చేసుకునే వారు ఇల్లు అమ్ముకొని వలసలు పోవాలా ? అనీ పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి,ఎం.నాగరాజు,న్యాయవాది ఆర్ చంద్రశేఖర్ ప్రశ్నించారు.అజుముద్దీన్ నగర్ కు చెందిన బాధితుడు ఎండి ఉస్మాన్ భాషతో కలిసి పట్టణ పౌర సంక్షేమ సంఘం ప్రతినిధి బృందం బుధవారం విద్యుత్ శాఖ సూపర్డెంట్ ఇంజనీర్ కు వినతిపత్రం ద్వారా భారీగా వచ్చిన విద్యుత్ బిల్లు గురించి వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అజముద్దీన్ నగర్ లో 60504 నెంబర్ గల మీటర్ పై గతంలో రూ.3వేల




నుండి రూ.4వేలు విద్యుత్ బిల్లు వచ్చేది.నవంబర్లో స్మార్ట్ మీటర్ బిగించాక రూ.7223,డిసెంబర్,2న రూ.30,758వేలు,ఫిబ్రవరి,3న రూ.29,524 ల విద్యుత్ బిల్లులు వస్తే ఎలా చెల్లించాలి? ఇల్లు అమ్మి.. విద్యుత్ బిల్లు చెల్లించి వలస పోవాలా ? అని ఎస్ ఈ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గత ప్రభుత్వ హయాంలో చేసుకున్న స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని కూటమి ప్రభుత్వం కొనసాగించడం బాధాకరమన్నారు.స్మార్ట్ మీటర్ల ఏర్పాటు,వాటి ద్వారా బిల్లులు చెల్లింపు విధానాన్ని ఆపివేయాలని విద్యుత్ నియంత్రణ మండలి గౌరవ చైర్మన్ కి వినతిపత్రం ఇచ్చామని తెలిపారు.తమ అభ్యంతరాలు లెక్కచేయకుండా విద్యుత్ శాఖకు చెందిన సిబ్బంది స్మార్ట్ మీటర్లు బిగించడం ఇదేం న్యాయం అని నిలదీశారు.విద్యుత్ మీటర్లను వాటి ద్వారా చెల్లింపులు రద్దు చేయాలని ప్రతినిధి బృందం కోరింది.సూపరెండెంట్ ఇంజనీరు ఉమాపతి మాట్లాడుతూ పాత మీటర్లకు బిగించిన కెపాసిటర్లను స్మార్ట్ మీటర్లకు ఉపయోగించరాదన్నారు.స్మార్ట్ మీటర్ల ఏర్పాటు,అది అధిక బిల్లుల రద్దు చేయడం మాపరిధిలో లేదని,ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని చెప్పారు.ఐదు దపాలుగా విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు అవకాశం ఇస్తానని హామీ ఇచ్చారు.ఈ ప్రతినిధి బృందంలో రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ మొయిద్దీన్,మోహన్ రావు,మహమ్మద్ యూనిస్,శశి కుమార్ రెడ్డి,నాసిర్ ఖాన్ తదితరులు ఉన్నారు.

# ఓంకారంలో ముగిసిన టెంకాయల వేలం

**బండి ఆత్మకూరు ,ఫిబ్రవరి 5, (రిపబ్లిక్ న్యూస్):-** నల్లమల అడవి ప్రాంతంలోని శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి వారి వెలసిన ఓంకార క్షేత్రంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగప్రసాద్ టెంకాయలు, శీతల పానీయాలు అమ్ముకునే హక్కు పొందేందుకు బహిరంగ వేలం నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ వేలం పాటలను నంద్యాల డివిజన్ తనిఖీ అధికారి పి హరిచంద్ర రెడ్డి పర్యవేక్షించారు. కాగా పోటాపోటీకి జరిగిన ఈ వేలం పాటల్లో



ఓంకారంలో బహిరంగ వేలం పాటలు నిర్వహించిన దృశ్యం

టెంకాయల వేలం నంద్యాలకు చెందిన శ్రీ రాములు రూ 6.15లక్షలకు దక్కించుకోగా, సోమయాజుల పల్లె గ్రామానికి చెందిన నాగేంద్ర శీతల పానీయాలు అమ్ముకునే హక్కు రూ 1.20లక్షల దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మల్లికార్జునరావు, గ్రామ పెద్దలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఐటి చెల్లింపుదారులకు రేషన్ కట్?

# ప్రక్షాళన దిశగా కేంద్రం అడుగులు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 05, రిపబ్లిక్ న్యూస్ :-

ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజన లబ్దిదారుల్లో అనర్హులను గుర్తించే దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఆదాయపు పన్ను చెల్లింపుదారుల వివరాలను ఆహార మంత్రిత్వ శాఖతో ఐటీ విభాగం పంచుకోనుంది. తద్వారా ఏరివేత ప్రక్రియ చేపట్టే అవకాశం ఉంది. ఆదాయపు పన్ను చెల్లించని వారికి పీఎంజీకేఏవై కింద పేద కుటుంబాలకు ప్రభుత్వం ఉచిత రేషన్ అందిస్తున్న విషయం తెలిసిందే. 2024 జనవరి 1 నుంచి ఐదేళ్ల పాటు ఉచితంగా ఆహారధాన్యాలు అందించేందుకు కేంద్రం నిర్ణయించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సవరించిన అంచనాల ప్రకారం రూ.1.97 లక్షల కోట్లు వెచ్చించనుంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి తాజా బ్జడెట్లో రూ.2.03 లక్షల కోట్లను ప్రతిపాదించింది. దేశంలో పెద్ద సంఖ్యలో పౌరులు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా లబ్ధి పొందుతున్నారు. ఇందులో కొందరు అనర్హులు కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో అనర్హుల ఏరివేతకు కేంద్రం సిద్ధమైంది. ఈ మేరకు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు తాజాగా ఓ ఆఫీసు ఆర్డర్ను జారీ చేసింది. ఇందులో భాగంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఇన్కమ్ ట్యాక్స్.. వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆహారం, ప్రజా పంపిణీ విభాగం జాయింట్ సెక్రటరీతో సమాచారాన్ని పంచుకోనుంది. ఆధార్, పాన్, మదింపు సంవత్సరం వివరాలను సమర్పిస్తే.. నిర్ణీత మొత్తం కంటే ఆదాయం కలిగిన వారు ఉన్నవారి డేటాను డీజీఐటీ సిస్టమ్స్ అందిస్తుంది. అనర్హుల వివరాల గుర్తింపులో ఈ డేటా కీలకం కానుంది. ఈ గుర్తింపు పూర్తయ్యాక కేంద్రం తదుపరి నిర్ణయం తీసుకోనుంది.

# APERC కార్యాలయం తరలింపు ప్రయత్నాలను విరామించుకోవాలి

### -సిపిఎమ్ జిల్లా కమిటీ డిమాండ్.

కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 05 (రిపబ్లిక్ న్యూస్) హైకోర్టు బెంచ్ కు భవనం పేరుతో %ూూాజు=జ% కేంద్ర కార్యాలయాన్ని కర్నూలు నుండి అమరావతికి తరలించే ప్రయత్నాలను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని సిపిఎమ్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది. వెనుకబడిన కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేసిన రాష్ట్ర కార్యాలయాలు ఒక్కొక్కదానిని టీడీపీ కూటమి ప్రభుత్వం అమరావతికి తరలించే ప్రయత్నం చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాలను విరామించుకోవలసిందిగా కోరుచున్నాము. భవనాల పేరుతో రాష్ట్ర స్థాయి కార్యాలయాల తరలింపు ఏమాత్రం సమంజసమైనది కాదు అని సిపిఎమ్ జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.



# యువత నైపుణ్యాలను పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను పొందాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, ప్రతినిధి ఫిబ్రవరి, 05 :( రిపబ్లిక్ న్యూస్)** యువత నైపుణ్యాలను పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను పొందాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సూచించారు.బుధవారం బి.తాండ్రపాడులో కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ భవనాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువతకు విద్యతో పాటు వివిధ అంశాల్లో నైపుణ్యాలు ఎంతో అవసరం అన్నారు.. పట్టణ ప్రాంతాల్లోని యువతీ, యువకులతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతీ, యువకులకు అవకాశాలు తక్కువగా ఉంటాయన్నారు....గ్రామీణ యువతలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి కెనరా బ్యాంకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా వివిధ అంశాల్లో నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు..చాలా మంచి సౌకర్యాలతో నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సంస్థ నిర్వహిస్తున్న కోర్సుల్లో చేరి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని ఉపాధి పొందాలని కలెక్టర్ సూచించారు .గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో పదవ తరగతి, డిగ్రీ పూర్తిచేసిన 18-45సం.ల యువతీ, యువకులకు పలు కోర్సుల్లో శిక్షణ కార్యక్రమాలు నడుస్తున్నాయన్నారు..పురుషులకు టూ వీలర్ మోటారు సైకిల్ సర్వీసింగ్/రిపేరు, సెల్ ఫోన్ సర్వీసింగ్, ఫోటోగ్రఫీ, వీడియో గ్రఫీ ఎలక్ట్రికల్ హెరీమ్ వైరింగ్ తదితర కోర్సుల్లో, మహిళలకు టైలరింగ్, డ్రెస్ డిజైనింగ్, బ్యూటీషియన్ తదితర కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు.. శిక్షణతో పాటు ఉచిత భోజన,వసతి సదుపాయాలను కల్పించడం జరుగుతోందన్నారు.. ఈ కోర్సుల్లో చేరి, ప్రస్తుతం ఉన్న సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ఎప్పటికప్పుడు తమ పరిజ్ఞానాన్ని అప్డేట్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.. నైపుణ్యానికి తోడుగా ఆర్థికంగా చేయూత ఇవ్వడానికి డిఆర్డిఎ, మెప్మా, బ్యాంకింగ్ రంగాల్లో చాలా పథకాలు ఉన్నాయని, వాటిని వినియోగించుకుని, యువత తమ జీవితాల్లో పురోభివృద్ధి సాధించి, తమ కుటుంబాలకు తోడుగా నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు..అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి మాట్లాడుతూ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా చాలా సంవత్సరాల నుండి యువతీ, యువకులకు నైపుణ్య పరంగా శిక్షణను ఇచ్చి, వారికి ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతోందని, ఈ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

జనరల్ మేనేజర్ ఐ.పాండురంగ మితన్ తాయ మాట్లాడుతూ గ్రామీణ యువతీ, యువకుల్లో నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడం కోసం ఈ శిక్షణ సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 1982వ సంవత్సరం నుండి ఈ సంస్థ ద్వారా యువతీ, యువకులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతోందని, నూతనంగా నిర్మించిన ఈ భవనం ద్వారా మరిన్ని నైపుణ్య అభివృద్ధి శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు.అంతకుముందు భవనం ప్రారంభోత్సవానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ కు విద్యార్థినులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శిక్షణ సంస్థలోని వర్క్ షాప్స్, జెంట్స్ డార్మెటరీ, లేడీస్ డార్మెటరీ, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్స్ ను ప్రారంభించి, పరిశీలించారు .





శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థినులకు యూనిఫామ్, సర్టిఫికెట్లను జిల్లా కలెక్టర్ అందజేశారు.

కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సుశాంత్ కుమార్, శిక్షణ సంస్థ డైరెక్టర్ పుష్ప కుమార్, ఎల్డిఎం రామచంద్ర రావు, డిఆర్డిఏ పిడి నాగశివలీల, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత యువతి అత్యాచార సంఘటనపై
# అను సమగ్ర విచారణ జరిపించాలి

**కర్నూల్ ప్రతినిధి**
**ఫిబ్రవరి 0 5 (రిపబ్లిక్ న్యూస్)**




ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో మహిళల పైన అత్యాచార హత్య సంఘటనలు విచ్చలవిడిగా జరుగుతున్న వాటిని అరికట్టడంలో యూపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గిడ్డమ్మ శ్రావణి నగర కార్యదర్శి భారతిలి లు విమర్శించారు బుధవారం నాడు స్థానిక సిఆర్ భవన్ నందు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ముఖ్య నాయకురాల సమావేశం జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న గిడ్డమ్మ శ్రావణి లు మాట్లాడుతూ దేవాలయాలకు నిలయమైన కుంభమేళా లాంటి పుణ్య కార్యక్రమాలు జరుగుతున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో మహిళల హత్యలు అత్యాచారాలు రోజురోజుకు జరుగుతున్న వాటిని అరికట్టడం యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఘోరంగా విఫలం కావడంతో దుండగులు కామాంధులు మితిమీరి మహిళల పైన అత్యాచారాలు చేసి హత్య చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు నిత్యం హిందూ ధర్మాల గురించి రామాయణం గురించి చెప్పే నరేంద్ర మోడీ ప్రభుత్వం యూపీలో మహిళల రక్షణ గురించి ఆలోచించక పోవడం బాధాకరమైన అన్నారు దేశ నలుమూలల ముఖ్యంగా డబల్ ఇంజన్ సర్కార్ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో మహిళల పైన ఇలాంటి సంఘటనలు జరగడం సిగ్గుచేటు అన్నారు బిజెపి ప్రభుత్వం హిందూ మతం ముసుగులో రాజకీయాలు చేయడం మానేసి దేశంలో మహిళలకు రక్షణ కలిగించే విధంగా చట్టాలు తేవాలని యూపీలోనే దళిత యువతి పైన అత్యాచారం చేసిన దుండగులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు దళిత యువతను కామాందు అతి దారుణంగా చంపేసిన ఇప్పటివరకు వాళ్లను అరెస్టు చేయకపోవడం పోస్టుమార్టం రిపోర్టర్ కోసం ఎదురు చూస్తున్నామని పోలీసులు చెప్పడం వారి అసమర్థతకు నిదర్శనమని వారు మండిపడ్డారు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి మతాల మధ్య చిచ్చు పెట్టడం మానేసి మహిళలకు రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో మహిళా సమాఖ్య మహిళల రక్షణ కోసం ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నగర నాయకులు మునెమ్మ, రేణుక, పావని, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థినీ విచక్షణారహితంగా కొట్టిన చైతన్య పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

### .హ్యూమన్ రైట్స్ ఎడ్యుకేషన్ సెల్ కర్నూలు చైర్మన్ అయ్యన్న డిమాండ్.





**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 05 (రిపబ్లిక్ న్యూస్)** ఎల్కేజీ చదువుతున్న విద్యార్థిని డోల వైష్ణవి పై విచక్షణారహితంగా కొట్టిన చైతన్య పాఠశాల సిబ్బంది మరియు యాజమాన్య పై చర్యలు తీసుకోవాలి కర్నూలు నగరంలోని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయం నందు హ్యూమన్ రైట్స్ ఎడ్యుకేషనల్ సెల్ కర్నూలు జిల్లా చైర్మన్ అయ్యన్నగారు విలేకరులతో బుధవారం మాట్లాడుతూ ఏలూరు జిల్లా చక్కపల్లి చైతన్య ప్రైవేటు విద్యా పాఠశాల లో వేలకు వేలు డబ్బులు చెల్లిస్తూ తల్లిదండ్రులు ఆర్థిక పరిస్థితి బాగో లేకపోయినా నాణ్యమైన విద్య అందుతుందన్న నమ్మకంతో పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నారని అందులో భాగంగాఎల్కేజీ చదువుతున్న విద్యార్థి డోల వైష్ణవి పై విచక్షణారహితంగా కొట్టిన చైతన్య స్కూల్ సిబ్బందిపై చర్యలు తీసుకొని వెంటనే సమగ్ర విచారణ జరిపి పాఠశాల యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏలూరు జిల్లా కలెక్టర్ మరియు విద్యాశాఖ అధికారులను ఆయన కోరారు.ద

# కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి మొండి చెయ్యి

### :-డి.స్వామన్న(ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు)






**పాములపాడు ఫిబ్రవరి 5 (రిపబ్లిక్ న్యూస్):-** పాములపాడు బస్టాండ్ లోని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం దగ్గర ఏఐకేఎస్ ఆల్ ఇండియా పిలుపులో భాగంగా కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం జరిగిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నరసింహ నాయక్, ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి.స్వామన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎస్.బాలయ్య లు అన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో రైతాంగానికి, వ్యవసాయ కూలీలకు, కార్మికులకు ఏమాత్రం ఉపయోగం పడేటట్లు లేదనీ, ఈ బడ్జెట్ మేము త్రీవంగా వ్యతిరేకిస్తున్నాం అన్నారు. బడ్జెట్ పెంచకుండా ఉపాధి కూలీలకు పని దినాలు ఎలా పెంచుతారనీ, కూలి ఎలా పెంచుతారనీ, రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేదనీ, స్వామినాథన్ సిఫారసు మేరకు అన్ని పంటలకు మద్దతు ధర ఇచ్చి, ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పార్లమెంటులో ప్రవేశపెట్టే బడ్జెట్ కాపీలను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, జనసేన పార్టీ నాయకుడు జి. సాయికృష్ణ,,రైతు సంఘం మండల నాయకులు రంగస్వామి, ఆనంద్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుపి మురళీకృష్ణ



కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 05(రిపబ్లిక్ న్యూస్) ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, కోడుమూరు మాజీ ఎమ్మెల్యే టీటీడీ బోర్డు మాజీ సభ్యులు పి మురళీకృష్ణ గారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన ఎస్సీ వర్గీకరణ దేశానికే ఆదర్శమని ఇదోక సాహసోపేతమైన చారిత్రాత్మక ఘట్టమని ఈ సర్వే యావత్ భారతావనికి దిక్సూచిగా నిలుస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి, తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారికి మురళీ కృష్ణ గారు కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ తరఫున అభినందనలు తెలియజేశారు. బుధవారం కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో మురళీ కృష్ణ మాట్లాడుతూ తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలుకు తెలంగాణ ప్రభుత్వం, చట్టసభలు పచ్చ జెండా ఉపాయని సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ షమీం అక్తర్ ఏకసభ్య కమిషన్ 4 సిఫార్సులు చేసిందని వాటిలో రాష్ట్రంలోని మొత్తం 59 ఎస్సీ కులాలను మూడు గ్రూపులుగా వర్గీకరించడం, ఉద్యోగాల భర్తీ విధానం రోస్టర్ పాయింట్ల విభజన ప్రతిపాదనలను తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదించిందని, క్రిమిలేయర్ సిఫారసును తిరస్కరించిందని, మంత్రిమండలి ఆమోదించిన అనంతరం సంబంధిత నివేదికను శాసనసభ, శాసనమండలిలో మంగళవారం ప్రవేశపెట్టిందని జస్టిస్ షమీం అక్తర్ కమిషన్ సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగాలు రాజకీయాల్లో ప్రాతినిధ్యం ఆధారంగా అత్యంత వెనుకబడిన కులాలను గ్రూప్ వన్ లో, మధ్యస్థ లబ్ధిపొందిన కులాలను గ్రూప్2లో, మెరుగైన ప్రయోజనాలు పొందిన కులాలను గ్రూప్ త్రీ లో చేర్చిందని మురళీ కృష్ణ తెలియజేశారు. దేశ భవిష్యత్ కోసం రాహుల్ గాంధీ గారి దూరదృష్టికి ఇదొక నిదర్శనమనీ ఆంధ్రప్రదేశ్లో కూడా కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినందుకు దేశానికే ఆదర్శంగా మనం భావించాలని ఆంధ్రప్రదేశ్ లో కూడా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు, చొరవ తీసుకొని ఆంధ్రప్రదేశ్లో కూడా చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని మురళీకృష్ణ తెలియజేశారు.

# ఈ సీజన్లో శబరిమల ఆదాయం



శబరిమల ఫిబ్రవరి 5 రిపబ్లిక్ న్యూస్ శబరిమల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయానికి ప్రస్తుత మండలం-మకరవిలక్కు సీజన్లో రూ.440 కోట్ల ఆదాయం వచ్చింది. గత ఏడాదితో పోల్చితే రూ.86 కోట్లు అధికంగా వచ్చినట్టు ట్రావెన్ కోర్ దేవసం బోర్డు చైర్మన్ పి.ఎస్. ప్రశాంత్ వెల్లడించారు. గత ఏడాది రూ.354 కోట్ల ఆదాయం వచ్చినట్టు తెలిపారు. సాధారణంగా ప్రతి ఏడాది సుమారు రూ. 4-5కోట్ల మేర ఆదాయం పెరుగుతూ ఉంటుందని, కానీ ఈ ఏడాది భారీగా పెరిగిందని దేవస్థానం బోర్డ్ వెల్లడించారు.

## వెలాసిటీ జూనియర్ కళాశాల నందు సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన

### సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ మారుతి శంకర్





నంద్యాల క్రైం, ఫిబ్రవరి 5, (రిపబ్లిక్ న్యూస్): జిల్లా కేంద్రంలోని వెలాసిటీ జూనియర్ కళాశాల నందు బుధవారం జిల్లా సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ మారుతి శంకర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు సహకారంతో ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాల గురించి మరి ముఖ్యంగా సైబర్ క్రైమ్ నేరాలపై విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ సోషల్ మీడియా పట్ల, మహిళల భద్రత, గంజాయి ఇతర మాదకద్రవ్యాలు, సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించారు. బ్యాంక్ అక్కౌంట్ నెంబర్ ను, ఓటీపి (ఒన్ టైమ్ పాస్వర్డ్ )ను,మీ బ్యాంక్ పిన్ నెంబర్ ను, సీసీవి నెంబర్ ను ఈ సున్నితమైన వివరాలను ఎవరితోనైనా పంచుకోవడం వలన మీ ఖాతా ఖాళీ చేసే అవకాశం ఉంటుంది. కావున నంద్యాల జిల్లా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తామని కాల్, మెసేజ్ చేస్తూ ఉంటారు. వీటికి ఎలాంటి క్లిక్ చేయకుండా జాగ్రత్త పడాలి.గుర్తు తెలియని వ్యక్తులతో మీ ఓటిపి పంచుకోవద్దు. బ్యాంక్ వినియోగదారులకు బ్యాంక్ అధికారులు ఎలాంటి సందర్భాల్లో మొబైల్ ద్వారా సంప్రదించి వివరాలు అడగరు అని దృష్టిలో ఉంచుకొని బ్యాంక్ నుంచి కాల్ చేస్తున్నాం అని వచ్చే ఎలాంటి కాల్స్ కి సమాధానం ఇవ్వకూడదు. బ్యాంకు రుణాల పేరుతో తెలియని వ్యక్తులు ఎవరైనా ఫోన్ చేసి వ్యక్తిగత సమాచారాన్ని, క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్ లాంటివి అడిగినప్పుడు సమాధానం చెప్పకూడదు. తెలియని వ్యక్తుల నుండి మెసేజ్ లలో, మెయిల్స్ లలో వచ్చిన లింకులపై, సామజిక మాధ్యమాలలో వచ్చే లింక్స్ ని క్లిక్ చేయకూడదని తెలియజేశారు. మీ జీవితంలో అపరిచితులతో పరిచయం పెంచుకొని మోసపోవద్దని,మీ తల్లిదండ్రులు మీపై ఉంచిన నమ్మకాన్ని కోల్పోయే విధంగా తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దని,మంచిగా చదివి మీరు గొప్ప స్థానంలో ఉండాలని కోరుకొంటున్ననని తెలియజేశారు.

## రవాణాశాఖ 36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు అవగాహన కార్యక్రమం



కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 5 (రిపబ్లిక్ న్యూస్): ఓల్డ్ లెక్చరర్ గ్యాలరీ నందు రవాణా శాఖ జాతీయ రహదారి భద్రత భాగంగా ఈరోజు ఆసుపత్రికి ఎన్నో ఆక్సిడెంట్ కేసులు వస్తున్నాయి ఆ కేసులకు మేము మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాము.రోడ్డుపై డ్రైవింగ్ చేసేటప్పుడు రోడ్ సేఫ్టీ కి సంబంధించిన సీట్ బెల్టు మరియు హెల్మెట్ తప్పకుండా పెట్టుకోవాలని అని అన్నారు. గతంలో వాహన స్పీడ్ 60-70 లో వెళ్లే వెహికల్స్ ఇప్పుడు వచ్చే అధునాతమైన వెహికల్ లకు సేఫ్టీ ఫీచర్స్ ఉన్నా కూడా ఆక్సిడెంట్లు జరుగుతున్నాయి, కావున స్పీడ్ లిమిట్ తగ్గించుకోవాలన్నారు.ఎవరికైనా యాక్సిడెంట్ జరిగిన వెంటనే ఆసుపత్రికి తరలించాలి అలా చేయడం వల్ల ఒక వ్యక్తి ప్రాణాలు కాపాడిన వాళ్ళు అవ్ తారని అన్నారు.డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్, .శాంతి కుమారి మాట్లాడుతూ డ్రైవింగ్‌లో నైపుణ్యం సరిగా లేకపోవడం, రోడ్డు భద్రతా జాగ్రత్తలు పాటించకపోవడం, అవగాహన లేకపోవడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం వల్ల ఇలాంటి ప్రమాదాలు చాలా జరుగుతున్నాయి అని అన్నారు.ఈ కార్యక్రమానికి ఆసుపత్రి CSRMO, డా.వెంకటేశ్వరరావు, కర్నూల్ డిఎంహెచ్వో, డా.శాంతికళ, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్, శాంతి కుమారి, కర్నూల్ ఆర్టీవో, .భరత్ చౌహాన్, కర్నూల్ ట్రాఫిక్ ఇంచార్జ్ డిఎస్పి, .మన్సురుద్దీన్, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ డిస్టిక్ కోఆర్డినేటర్, డా.భాస్కర్ రెడ్డి, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వేంపెంట గ్రామంలో ప్రభుత్వ హెల్త్ సెంటర్ కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య

**పాములపాడు ఫిబ్రవరి 5 (రిపబ్లిక్ న్యూస్):**-పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో నూతన హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పూజలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య పాల్గొనడం జరిగింది. వేంపెంట గ్రామంలో ఎమ్మెల్యే గిత్త.జయసూర్య కి పూల బొకేలు చేతికి అందించి, మేళ తాళాలతో మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ , నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం భూమిపూజ కార్యక్రమంలో పాల్గొని, తర్వాత గ్రామ సమస్యలు తెలుసుకొని తొందరలోనే అన్నిటిని పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గిత్త.జయసూర్య హామీ ఇచ్చారు. సింగపూర్ డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు ప్రభుత్వ వైద్యశాలకు స్థలం ఇవ్వాలని అడిగిన వెంటనే స్థలదాత రామకృష్ణ విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ శుభ సందర్భంగా వచ్చిన వారందరికీ స్వీట్లు, కాఫీలు,టీలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాంఢ్ర.సురేంద్రనాథ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వై.మాణిక్కమ్మ,మండల కన్వీనర్ జి.రవీంద్రరెడ్డి,నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ (డిసి) ఆల్ఫ్రెడ్,ఎంపీటీసీ నాగలక్ష్మమ్మ, మాజీ ఉప సర్పంచ్ బోనవల్లె సత్యరాజు,స్థల దాత రామకృష్ణ,బోనాల భాస్కర్,వేమారెడ్డి, కుటుంబ రావు, చిరంజీవి,మధుసూదన్ గౌడ్, నాగేశ్వరనాయక్, రామచంద్రుడు, మణిరాజు,లక్ష్మన్న, దార ప్రసన్న,జనసేన శేషు, సుబ్బారావు, రాజేష్, బోనవల్లె వినయ్,చిన్న హుస్సేనయ,ప్రసాద్, ఆంథోనీ,ఈశ్వరయ్య,కిరణ్,చంద్ర,రాధ కృష్ణ, లక్ష్మీకాంతారెడ్డి,హరినాథ రెడ్డి, బండ్లమూరి. వెంకటేశ్వరరావు, జూపాడుబంగ్లా మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, పిహెచ్సి వైద్యాధికారిణి ఈ.వీ.నాగలక్ష్మి దేవి, ఆత్మకూరు రూరల్ సీఐ-ఎం.సురేష్ కుమార్ రెడ్డి, పాములపాడు ఎస్సై- కే. సురేష్ బాబు, మాజీ ఎంపీటీసీ లక్ష్మీకాంత్ రెడ్డి, మోహన్ గౌడ్, ఆదిరెడ్డి, వార్డ్ మెంబర్ గంట. రమేష్, వార్డ్ నెంబర్ లెనిన్ బాబు, బాలస్వామి, ధర్మవరం మల్లికార్జున నాయుడు, నెమలి రమణారెడ్డి, వై.దానమయ్య, గంట.మధు సుధాకర్ వెంకటేశ్వర్ రెడ్డి చాకలి వెంకటసుబ్బయ్య గొల్ల బుజ్జి ఎర్రసాని.వెంకటేశ్వర్లు, వార్డ్ మెంబర్ ఏసేపు, చంద్రశేఖర్ గౌడ్, రామ్మోహన్ రెడ్డి, చంద్ర గౌడ్, స్వామి నాయుడు, గోపాల్ ఆచారి, శంకరాముల నాయ,క్ ఉసేని, గంగల నాగిరెడ్డి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



## గొంగడి త్రిషకు సిఎం అభినందనలు

### కోటి రూపాయాల నజరానా ప్రకటన



హైదరాబాద్,ఫిబ్రవరి 05, రిపబ్లిక్ న్యూస్ :-క్రికెటర్ గొంగడి త్రిషన్ సిఎం రేవంత్ రెడ్డి అభినందించారు. అలాగే ఆమెకు కోటి రూపాయాల నజరానా ప్రకటించారు. తెలంగాణలో క్రీడాకారులకు అండగా ప్రభుత్వం ఉంటుందని అన్నారు. వారికి అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తామని అన్నారు. అండర్ 19 మహిళల టీ20 ప్రపంచకప్‌లో రాణించిన క్రికెటర్ గొంగడి త్రిష బుధవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా త్రిషను అభినందించి, శాలువాతో సీఎం సత్కరించారు. ఆమెకు రూ.కోటి నజరానా ప్రకటించారు. భవిష్యత్తులో దేశం తరఫున మరింతగా రాణించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

## టిటిడిలో హిందూయేతర ఉద్యోగుల తొలగింపు

### 18మందిపై చర్యలకు ఛైర్మన్ ఆదేశాలు



తిరుమల, ఫిబ్రవరి 05, రిపబ్లిక్ న్యూస్ :- హిందూయేతర ఉద్యోగులు, సిబ్బందిపై తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలకు ఉపక్రమించింది. విధుల్లో ఉన్నప్పుడు హిందూయేతర మత ఆచారాలు పాటించిన వారిపై చర్యలకు తితిదే సిద్ధమైంది. 1989 ఎండోమెంట్ యాక్ట్ 1060 మేరకు హిందూమత సంప్రదాయాలను అనుసరిస్తామని ప్రమాణం చేసి తితిదేలో ఉద్యోగం పొందిన కొందరు అన్యమతాలను అనుసరిస్తున్నట్లు గుర్తించారు. 18 మందిపై క్రమశిక్షణ చర్యలకు తితిదే ఆదేశాలు జారీ చేసింది. హిందూయేతర ఉద్యోగులను ఇతర విభాగాలకు బదిలీ చేయాలని నిర్ణయం తీసుకుంది. వీఆర్ఎస్ తీసుకునే వారికి అనుమతి ఇవ్వాలని నిర్ణయించింది. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు సూచనలతో ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. గతేడాది నవంబరు 18న తితిదే బోర్డు సమావేశంలో చేసిన తీర్మానం మేరకు చర్యలు తీసున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## వైఎస్ వివేకా హత్య కేసు.. అప్రూవర్ దస్తగిరి ఫిర్యాదుతో నలుగురిపై కేసు నమోదు

ఫిబ్రవరి 05, రిపబ్లిక్ న్యూస్ :-
మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు దస్తగిరి అప్రూవర్ గా మారిన సంగతి తెలిసిందే. దస్తగిరి ఫిర్యాదు మేరకు నలుగురిపై పులివెందుల పోలీసులు కేసు నమోదు చేశారు. హత్య కేసులో నిందితుడిగా ఉన్న శివశంకర్ రెడ్డి కుమారుడు డాక్టర్ చైతన్య రెడ్డి, గతంలో జమ్మలమడుగు డీఎస్పీగా పని చేసిన నాగరాజు, ఎర్రగుంట్ల సీఐగా పని చేసిన ఈశ్వరయ్య, కడప సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ గా పని చేసిన ప్రకాశ్ లపై కేసు నమోదు చేశారు. 2023 అక్టోబర్ నుంచి 2024 ఫిబ్రవరి వరకు కడప సెంట్రల్ జైల్లో దస్తగిరి రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఆ సమయంలో హత్య కేసులో వైసీపీ నేతలకు మద్దతుగా మాట్లాడాలని నాగరాజు, ఈశ్వరయ్య బెదిరించినట్టు దస్తగిరి ఫిర్యాదు చేశారు. 2023 నవంబర్ లో జైలుకు వచ్చిన చైతన్య రెడ్డి... అప్పటి సీబీఐ ఎస్పీ రాంసింగ్ కు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పాలని బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రాంసింగ్ కు వ్యతిరేకంగా మాట్లాడితే రూ. 20 కోట్లు ఇస్తామని ఆఫర్ చేశారని తెలిపారు. జైలు సూపరింటెండెంట్ ప్రకాశ్ తనను ఇబ్బందులకు గురి చేశారని చెప్పారు. ఈ క్రమంలో ఈ నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఎస్సీవర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం

### సిఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపిన నేతలు



హైదరాబాద్,ఫిబ్రవరి 05, రిపబ్లిక్ న్యూస్ :-ఎస్సీ ఉప కులాల వర్గీకరణను అసెంబ్లీలో ఆమోదించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన పిడమర్తి రవి, ఖమ్మం జిల్లా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. జూబ్లీహిల్స్ నివాసంలో సిఎంను కలిసి ఎస్సీ వర్గీకరణ ఆమోదం సాహసోపేత నిర్ణయంగా ప్రకటించారు. అందుకు ఎస్సీలు కృతజ్ఞతగా ఉంటారని అన్నారు. రాష్ట్రం లో ఎస్సీల వర్గీకరణ అంశానికి త్వరలో చట్టబద్ధత కల్పిస్తామని సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు రాకుండా ఉం డేందుకు వీలుగా చట్టబద్ధత దోహదం చే స్తుందన్నారు. ఆ దిశగా తమ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణలోని ఉప కులాలలో రిజర్వేషన్లు కల్పిస్తూ ఉత్తర్వులు ఇస్తామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ సిఫార్సు చేసిన క్రిమిలేయర్‌ను తిరస్కరించినట్లు సిఎం చెప్పారు. మంగళవారం శాసనసభలో ఎస్సీ వర్గీకరణ నివేదికపై ప్రకటన చేశారు. వర్గీకరణకు మద్దతు ప్రకటించిన అందరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

# రాజధాని ఢిల్లీలో ముగిసిన పోలింగ్

**సాయంత్రం వరకు 57శాతం పోలింగ్ నమోదు**

**క్యూలో ఉన్నవారికి ఓటేసేలా చర్యలు**

**ఓటేసిన రాష్ట్రపతి ముర్ము సమా పలువురు ప్రముఖులు**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 05, రిపబ్లిక్ న్యూస్ :- దేశరాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది..సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి క్యూలో ఉన్నవారికి ఓటు వేసేందుకు అనుమ తించారు. బుధవారం సాయంత్రం 5 గంటలకు వరకు 57 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. పోలింగ్ సందర్భంగా ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ఉద్రికత్త నెలకొంది.. ప్రధాన ప్రత్యర్థులు అయిన ఆప్, బీజేపీ పార్టీల నేతలు రిగ్గింగ్ జరిగిందంటూ ఆరోపణలు చేశారు. సీలంపూర్, జంగ్ పురాలో, చిరాగ్ ఢిల్లీలో పలు పోలింగ్ కేంద్రాల వద్ద గందరగోళ వాతావరణం ఏర్పడింది. కొన్ని చోట్ల ఇరు పార్టీల కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగినట్లు తెలుస్తోంది. ఈశాన్య ఢిల్లీలో అత్యధికంగా 52.73 శాతం పోలింగ్ నమోదైంది. న్యూఢిల్లీ జిల్లాలో అత్యల్పంగా 43.1 శాతం పోలింగ్ నమోదైంది. ఈశాన్య ఢిల్లీలోని బాబర్‌పూర్ నియోజకవర్గంలో 51.74 శాతం పోలింగ్ నమోదు కాగా..మధ్య ఢిల్లీలోని కరోల్ బాగ్ నియోజకవర్గంలో మధ్యాహ్నం 3 గంటల వరకు 39 శాతం పోలింగ్ నమోదైందని




ఎన్నికల సంఘం తెలిపింది. ఉదయం ఏడు గంటలకు మొదలైన ఓటింగ్ పక్రియ 6గంటలకు ముగిసింది. సాయంత్రం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ, దిల్లీ సీఎం ఆతిశీ, కేంద్ర మంత్రి జై శంకర్ సహా పలువురు ప్రముఖులు తొలి గంటల్లోనే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కేజ్రీవాల్ కుటుంబంతో వచ్చి ఓటేశారు. ఈ అసెంబ్లీ ఎన్నికలతో పాటు తమిళనాడులోని ఈరోడ్(ఈస్ట్), ఉత్తర్‌ప్రదేశ్‌లోని మిల్కిపూర్‌లో ఉప ఎన్నికలు జరిగాయి. ఈరోడ్ ఈస్ట్ ఎమ్మెల్యే ఈవీకేఎస్ ఇళంగోవన్ మృతి చెందడంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. అయోధ్య జిల్లాలోని మిల్కిపూర్‌లో ఉప ఎన్నికను సమాజ్‌వాదీ పార్టీ, భాజపా ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి.




## భీమిలి బీచ్‌లో అక్రమ నిర్మాణాలపై ఆగ్రహం

### నివేదిక ఇవ్వాలని అధికారులకు హైకోర్టు ఆదేశం

అమరావతి,ఫిబ్రవరి 05, రిపబ్లిక్ న్యూస్ :-
మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కుమార్తెకు ఏపీ హైకోర్టు షాక్ ఇచ్చింది. విశాఖలో సీఆర్‌జెడ్ నింబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు జరపడంపై హైకోర్ట్ సీరియస్ అయ్యింది. మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి కుమార్తె నేహా రెడ్డి సీఆర్‌జెడ్ నిబంధనలు ఉల్లంఘించి చేసిన నిర్మాణాలపై బుధవారం హైకోర్ట్‌లో విచారణ జరిగింది. అక్రమ నిర్మాణాలపై వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ వేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా అధికారులపై హైకోర్ట్ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. నేహారెడ్డి చేస్తున్న నిర్మాణాలు సీఆర్‌జెడ్ పరిధిలో ఉన్నాయా.. ఒకవేళ ఉంటే దాన్ని తొలగించేందుకు ఎటువంటి చర్యలు తీసుకున్నారో నివేదిక ఇవ్వాలని సీఆర్‌జెడ్ అధికారులను అప్పట్లో హైకోర్టు ఆదేశించింది. అయితే తాము అడిగినప్పటికీ ఇంత వరకు సీఆర్‌జెడ్ అధికారులు నివేదిక ఇవ్వలేదని కోర్టుకు ప్రభుత్వ అధికారులు తెలిపారు. దీంతో సీరియస్ అయిన హైకోర్టు.. విశాఖ జిల్లా కలెక్టర్, విశాఖ కమిషనర్, సీఆర్‌జెడ్ మెంబర్ సెక్రటరీలతో కమిటీని నియమించింది. భీమునిపట్నం పరిధిలో సీఆర్‌జెడ్ నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు జరిగాయా.. నిర్మాణాలు జరిగితే ఎప్పుడు చేశారు.. వాటికి సంబంధించిన వివరాలు వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని హైకోర్ట్ ఆదేశాలు చేసింది. సిన్సియర్ అధికారులతో పరిశీలన చేయించాలని ఆదేశాలు జారీ చేసింది. నిబంధనలకు విరుద్ధంగా చేసిన నిర్మాణాలను కూల్చి వేయాలని ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ఆదేశించింది. నివేదిక ఇవ్వని పక్షంలో వచ్చే వారం కమిటీలో ఉన్న అధికారులు కోర్ట్ ముందు హాజరుకావాలని ధర్మాసనం ఆదేశాల్లో పేర్కొంది. విచారణ నివేదికను కూడా కోర్టు ముందు ఉంచాలని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేశారు. వచ్చే వారానికి కేసు విచారణ వాయిదా పడింది.

# కొంపముంచుతున్న ఏఐ

## మాధవన్‌కు అనుష్క ఫోన్



వాడకం విరివిగా పెరిగిన క్రమంలో ఏది నిజమో, ఏది అబద్ధమో తేల్చుకోవడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలోనే పలువురు నేరగాళ్ల తమ కార్యక్రమాలను చకచకా చేసుకుంటూ పోతున్నారు. మరోవైపు సినీ, క్రికెట్ తారల అభిమానులు కూడా తమకు నచ్చిన విధంగా వీడియోలను క్రియేట్ చేస్తున్నారు. దీంతో సాధారణ ప్రజలే కాదు, బడా సెలబ్రిటీలు కూడా ఏది నిజమో, ఏది అబద్ధమో తేల్చుకోలేకపోతున్నారు. తాజాగా నటుడు మాధవన్ తనకు ఎదురైనా అనుభవాన్ని ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకున్నారు. మాధవన్ మాట్లాడుతూ.. 'ఏఐ వల్ల నేను కూడా మోసపోయాను. గతంలో సోషల్‌మీడియాలో నేనొక వీడియో చూశాను. ఫుట్‌బాల్ లెజెండ్ క్రిస్టియానో రొనాల్డో... మన క్రికెటర్ కోహ్లీని ప్రశంసలతో ముంచెత్తున్న వీడియో అది. కోహ్లీ అంటే తనకెంత ఇష్టమో.. ఆయన నాయకత్వ లక్షణాలను పొగుడుతూ రొనాల్డో మాట్లాడారు. అది నాకెంతో నచ్చింది. వెంటనే దానిని షేర్ చేయాలనిపించి ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకున్నా. కొంతసేపటికి అనుష్క శర్మ నుండి నాకు మెసేజ్ వచ్చింది. అది రియల్ వీడియో కాదని.. ఫేక్ అని.. ఏఐతో దానిని సృష్టించారని ఆమె తెలిపింది. ఆ నిమిషం నాకు కాస్త ఇబ్బందిగా అనిపించింది. టెక్నాలజీ గురించి అవగాహన ఉన్న నేను కూడా ఏఐ వీడియోను గుర్తించలేకపోయాను. కాబట్టి టెక్నాలజీ వల్ల కూడా ఇలాంటి సమస్యలు తలెత్తుతాయని అర్థమైంది. సోషల్‌మీడియాలో వచ్చే ఏదైనా సందేశాన్ని షేర్ చేయాలంటే అది నిజమేనా? కాదా? అని చెక్ చేసుకోవాల్సిన అవసరం ఉంది" అని అన్నారు. అలాగే ఆయన తన సినిమా అనుభవాల గురించి మాట్లాడుతూ.. "మరికొన్ని గంటల్లో నా సినిమా ప్రేక్షకుల ముందుకురానుందంటే భయాందోళనకు గురవుతాను. నిజం చెప్పాలంటే నా కెరీర్‌లో రెండే క్షణాలు తెగేంత ఉత్కంఠ కలిగిస్తాయి. సినిమా షూట్‌లో మొదటి రోజు భయం వేస్తుంది. అలాగే సినిమా విడుదల మొదటి రోజు అలాంటి ఆందోళనే ఉంటుంది. రిలీజ్ రోజు ప్రజల అభిప్రాయాలు బయటకు వస్తాయి. ఆశించిన స్థాయిలో లేకపోతే 'నీ గేమ్ ఓవర్' అని అంటారేమోనని భయపడతాను. ఇలాంటి పరిశ్రమలో 25 ఏళ్లుగా కొనసాగతం సులభం కాదు. కొందరు హీరోలు 25 నెలల్లోనే అవకాశాలు కోల్పోతారు. ఈ విషయంలో నేను అదృష్టవంతుడిని. నన్ను ఎంతో మంది ప్రేక్షకులు ఇప్పటికీ ఆదరిస్తున్నారు. వారందరికీ కృతజ్ఞతలు. ఆ అభిమానమే నన్ను ఇంకా పరిశ్రమలో కొనసాగేలా చేశాయి. అది లేకపోతే నేను ఎప్పుడో కనుమరుగయ్యేవాడిని" అని చెప్పారు.




## త్వరలో మంగళవారం-2

గ్లామర్ తార పాయల్ రాజ్ పుత్ లీడ్ రోల్‌లో నటించిన "మంగళవారం" సినిమా 2023లో విడుదలై సక్సెస్ సాధించిన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుని బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను సాధించింది. సైకలాజికల్ మిస్టరీ థ్రిల్లర్ కథతో దర్శకుడు అజయ్ భూపతి 'మంగళవారం' సినిమాను రూపొందించారు. నందిత శ్వేత, దివ్య పిళ్లై, అజ్మల్ అమీర్, రవీంద్ర విజయ్, కృష్ణ చైతన్య, అజయ్ ఘోష్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం-2కు రంగం సిద్ధం చేశారు మేకర్స్. డైరెక్టర్ అజయ్ భూపతి ఇప్పటికే ఈ సినిమా స్క్రిప్ట్ ని పూర్తి చేశారట. త్వరలోనే పట్టాలెక్కించనున్నారట. అయితే ఈ సినిమా 'మంగళవారం' సినిమాకి సీక్వెల్ కాదట ప్రీక్వెల్ అని తెలుస్తోంది. ఈ సినిమా బజ్ ని దృష్టిలో పెట్టుకొని ఓ బాలీవుడ్ నిర్మాణ సంస్థ కూడా మేకింగ్ లో భాగస్వామ్యం అయ్యిందట.సినిమా థియేటర్లు ఇక మంగళవారం కథ విషయానికొస్తే.. మహాలక్ష్మీపురంలో మంగళవారం రోజు ఇద్దరు ఇద్దరు ప్రాణాలు కోల్పోతూ వుంటారు. అలా పోయినవాళ్ల గురించి ఆ ఊరి గోడ మీద వాళ్ళకి అక్రమ సంబంధాలు ఉన్నాయని ఎవరో రాస్తూ వుంటారు, అందుకే వాళ్ళు ఆత్మహత్య చేసుకుంటున్నారని గ్రామ ప్రజలు కూడా నమ్ముతూ వుంటారు. కానీ ఆ ఊరికి కొత్తగా వచ్చిన ఎస్సై (నందితా శ్వేత) మాత్రం అవి ఆత్మ హత్యలు అంటే నమ్మదు, అందుకని వాళ్ళకి పోస్ట్ మార్టం చేయించాలని అంటుంది. కానీ ఆ ఊరి జమీందారు ప్రకాశం జమీందారు ప్రకాశంబాబు (చైతన్య కృష్ణ) పోస్ట్ మార్టంకి ఒప్పుకోడు. రెండో సారి ఇద్దరూ చనిపోయినప్పుడు ఎస్.ఐ ఆ శవాలని పోస్ట్ మార్టంకి పంపిస్తుంది, ఆ రిపోర్ట్ కోసం ఎదురు చూస్తూ ఉంటుంది. ఇదిలా ఉండగా ఆ ఊరి ప్రజలు జట్లు జట్లుగా చీలిపోయి ఎవరు ఇలా గోడమీద రాస్తున్నారు, ఎవరు హత్యలు చేయిస్తున్నారో తెలుసుకుందామని రాత్రిపూట గస్తీ తిరుగుతూ వుంటారు. ఇంతకూ ఆ గోడ మీద రాస్తున్నది ఎవరు? ఎందుకు మంగళవారమే ఆ హత్యలు జరుగుతున్నాయి? ఆ ఊరి నుండి వెలివేయబడిన శైలూ (పాయల్ రాజపుత్) కి ఈ హత్యలకు సంబంధం ఏమైనా ఉందా? జమీందారు దేవుడిని నమ్మడు, కానీ అతని భార్య (దివ్యా పిళ్ళై) ఆ వూర్లో అమ్మవారి జాతరకు అయ్యే ఖర్చు ఇస్తూ ఉంటుంది, ఆమె పాత్ర ఏంటి? శైలు చిన్నప్పటి స్నేహితుడు రవి చనిపోయాడా, బతికున్నాడా? అసలు ఈ మిస్టరీ ఏంటి అనేది 'మంగళవారం' కథ.

# కుంభమేళాలో సంయుక్త మీనన్



ప్రస్తుతం హీరోయిన్ సెంట్రిక్ మూవీలో నటిస్తున్న సంయుక్త ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాకు రాజకీయ, సినీ, క్రీడా ప్రముఖులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. తాజాగా టాలీవుడ్ బ్యూటీ సంయుక్త మీనన్ కూడా త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరించింది. పుణ్య స్నానం ఆచరించిన ఫొటోను సోషల్ మీడియాలో సంయుక్త మీనన్ పంచుకుంది. జీవితానికి మించిన విశాలతను మనం చూసినప్పుడు... జీవితం తన అర్థమేమిటో వెల్లడిస్తుందని సంయుక్త పోస్ట్ చేసింది. కుంభమేళాలో పవిత్ర గంగా నదిలో స్నానం చేస్తున్నప్పుడు తన మనసు మరింత తేలికపడిందని తెలిపింది. సినిమాల విషయానికి వస్తే... తొలిసారి హీరోయిన్ సెంట్రిక్ మూవీలో సంయుక్త నటిస్తోంది. ఈ సినిమాకు రానా దగ్గుబాటి క్లాప్ కొట్టారు.





'ఆషీకీ' ప్రాంచైజీ నుంచి థర్డ్ ఇన్ స్టాల్ మెంట్ రెడీ అవుతోన్న సంగతి తెలిసిందే. యంగ్ హీరో కార్తీక్ ఆర్యన్ నటిస్తుండగా అనురాగ్ బసు తెరకెక్కిస్తున్నారు. ఈ ప్రాంచైజీలో హీరోయిన్ అత్యంత కీలకమైన నేపథ్యంలో ఆ పాత్ర కోసం స్టార్ హీరోయిన్లు దీపికా పదుకొణే..కత్రినా కైప్ లాంటి భామల్ని పరిశీలించారు. కానీ చివరి నిమిషంలో వాళ్లకంటే కొత్త నటి అయితే బాగుటుందని యువ నటి ఆకాంక్ష శర్మని అనుకుని చివరిగా ఆ ఛాన్స్ త్రిప్తీ డిమ్రీకి ఇచ్చారు.ఆకాంక్ష కంటే త్రిప్తి అయితే కార్తీక్ కి పర్ఫెక్ట్ జోడీగా సెట్ అవుతుందని అనురాగ్ పిలిచి మరీ ఛాన్స్ ఇచ్చాడు. త్రిప్తీ కూడా ఒకే చెప్పింది. అయితే ఇప్పుడీ ప్రాజెక్ట్ నుంచి త్రిప్తీ డిమ్రీ ఎగ్జిట్ అయింది. పిలిచి మరీ అవకాశం ఇస్తే ఎగ్జిట్ అవ్వడంతో అనురాగ్ కాస్త అసంతృప్తిగానే ఉన్నాడు. ఎందుకు తప్పుకుందో తనకే తెలియాలనేసాడు. దీంతో డేట్లు సర్దుబాటు కాకపోవడంతోనే ప్రాజెక్ట్ వదులుకున్నట్లు చిత్ర వర్గాలు భావిస్తున్నాయి.ప్రస్తుతం త్రీప్తీ డిమ్రీ బాలీవుడ్ లో %-%ధడక్ 2%-% లో నటిస్తోంది. దీంతో పాటు మరో చిత్రానికి కూడా అగ్రిమెంట్ చేసుకుంది. అయితే ఈ రెండు సినిమాలకు ఏక కాలంలో షూటింగ్ కి హాజరవుతుంది. ఇదే సమయంలో %-%ఆషీకీ -2%-% షూట్ కూడా ప్లాన్ చేస్తున్నారుట. దీంతో ఒకే సమయంలో మూడు సినిమా షూటింగ్ లకు హాజరు కావడం సాధ్యం కకాపోవడంతోనే అమ్మడు ఎగ్జిట్ అయినట్లు తెలుస్తోంది.మూడేళ్ల క్రితం అవకాశం ఎప్పుడొస్తుందా? అని ఎదురు చూసే బ్యూటీ ఇప్పుడు ఆషీకీ లాంటి గొప్ప చిత్రంలో నటించే ఛాన్స్ వచ్చినా? వదులుకుందంటూ నెటి జనులు పోస్టులు పెడుతున్నారు. ఈ ప్రాజెక్ట్ విషయంలో అనురాగ్ త్రీప్తిని ఏరికోరి మరీ తీసుకున్నాడు. ఎంపిక చేసిన తర్వాత త్రిప్తీ డిమ్రీని తొలగించారనే ప్రచారం పెద్ద ఎత్తున జరిగింది. వాటిని మీడియా ముందుకొచ్చి మరీ అనురాగ్ ఖండిచాడు. ఆమెపై జరిగిన నెగిటివ్ ప్రచారాన్ని ఖండించి మద్దతుగా నిలిచాడు. కానీ చివరికి ఆయనకే హ్యాండ్ ఇచ్చిందీ బ్యూటీ.

# డైరెక్టర్ కి హ్యాండ్ ఇచ్చిన బోల్డ్ బ్యూటీ!

# రోలెక్స్ వర్సెస్ దిల్లీ.. ఇద్దరూ ఇద్దరే బ్రో



రోలెక్స్ వర్సెస్ దిల్లీ.. ఇద్దరూ ఇద్దరే బ్రో. కలిసి మొదలుపెట్టారు.. కలిసే ఎదిగారు.. కలిసి చాలా విజయాలకు బాటలు వేసారు. ఇండస్ట్రీలో ఈ అన్నదమ్ముల స్టైలే వేరు. ఇద్దరూ మాస్ యాక్షన్ సినిమాలతో అదరగొట్టేస్తున్నారు. మళ్లీ ఏదో ఛాలెంజ్ కి రెడీ అవుతున్న ఈ బ్రదర్స్ ఇంతకీ ఎక్కడికి వెళు తున్నారు? ది గ్రేట్ సూర్య, అతడి సోదరుడు కార్తీ.. ఒకే విమానంలో కలిసి ప్రయాణిస్తుంటే, అభిమానులు ఆ ఇద్దరూ ఎక్కడికి బయల్దేరారు? అంటూ ఆరాలు తీస్తున్నారు. కలిసి బయల్దేరారు.. ఏంటి బ్రో.. ఏదో మాస్టర్ ప్లాన్ తో వెళుతున్నట్టున్నారు? పెద్ద స్కెచ్ ఏదో వేసినట్టే ఉన్నారు! అంటూ అభిమానులు సరదాగా వ్యాఖ్యానిస్తున్నారు. అన్న సూర్య లానే ఛాలెంజింగ్ పాత్రల్లో నటిస్తూ కార్తీ ఇటీవల బ్లాక్ బస్టర్లు అందుకుంటున్నాడు. అతడు నటించిన ఖైదీ ఎంతటి సంచలన విజయం సాధించిందో తెలిసిందే. ఇప్పుడు కార్తీ ఈ సినిమా సీక్వెల్ కోసం రెడీ అవుతున్నాడు. తన దిల్లీ పాత్రకు కొనసాగింపు సవాల్ ఎలా ఉంటుందో తెరపై చూడాలి. అంతకుముందే కార్తీ వా వాతియార్, సర్దార్ 2 చిత్రాలతో అభిమానుల ముందుకు రానున్నాడు. అదే సమయంలో సూర్య రెట్రో చిత్రీకరణ ముగించి, తన రోలెక్స్ పాత్రలో నటించేందుకు ప్రిపరేషన్ లో ఉన్నాడు. లోకేష్ కనగరాజ్ కూలీ (రజనీ) సినిమాని పూర్తి చేసి సూర్యతో షెడ్యూళ్లను ప్లాన్ చేస్తాడని టాక్ ఉంది. విక్రమ్ సినిమా క్లైమాక్స్ లో క్రూరుడైన రోలెక్స్ పరిచయం ఆశ్చర్యపరిచింది. కొనసాగింపు భాగంలో సూర్య భారీ సర్ ప్రైజ్ ఇస్తాడని అభిమానులు భావిస్తున్నారు. తాడిని తన్నేవాడొకడుంటే, వాడి తలదన్నేవాడొకడుంటాడు! అని రోలెక్స్ నిరూపిస్తాడు. జస్ట్ వెయిట్...!

# హాలీవుడ్‌లోనూ రచ్చ చేస్తున్న పుష్ప-2

'పుష్ప అంటే నేషనల్ అనుకుంటివా.. ఇంటర్నేషనల్' అనే డైలాగ్‌ని సుకుమార్ ఏ ఉద్దేశంతో రాశాడో కాని అది అక్షరాల నిజమైంది. ఇప్పటి వరకు కేవలం నేషనల్ వైడ్‌గానే 'పుష్ప రాజ్' ర్యాంపేజ్ చూసిన సినీ లోకం, తాజాగా ఇంటర్నేషనల్ వైడ్‌గా పుష్ప విశ్వరూపాన్ని విట్‌నెస్ చేస్తోంది. 3 గంటల 40 నిమిషాల నిడివితో నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజైన ఈ సినిమాకి విదేశీయులు పట్టం కడుతున్నారు. సోషల్ మీడియాలో రివ్యూలు షేర్ చేస్తూ రచ్చ చేస్తున్నారు. ప్రస్తుతం నెట్ ఫ్లిక్స్ లో 'పుష్ప 2' సినిమా ఇండియాతో పాటు మరో ఏడు దేశాల్లో నంబర్ వన్ స్థానంలో ట్రెండ్ అవుతోంది. వరల్డ్ వైడ్ గా 5.8 మిలియన్ల వ్యూస్‌తో అత్యధిక వ్యూస్ సంపాదించుకున్న రెండవ ఆంగ్లేతర సినిమాగా సరికొత్త చరిత్ర సృష్టించింది. కాగా ట్రేడ్ పండితుల లెక్క ప్రకారం ఈ సినిమా వ్యూస్ మరింతా పెరిగే అవకాశమున్నట్లు తెలుపుతున్నారు. సినిమా టికెట్‌లు ఈ సినిమాలోని యాక్షన్ సన్నివేశాలను చూసి షాక్ అవుతున్న ఫారిన్ ఆడియెన్స్ ఈ సినిమా క్లిప్స్‌ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. ఎగ్జైట్‌మెంట్ ప్రదర్శిస్తున్నారు. అలాగే కొన్ని మాస్ రివ్యూస్‌ని కూడా పోస్ట్ చేశారు.



# ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండండి

## సానుకూల దృక్పథంతో వ్యవహరించండి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 05, రిపబ్లిక్ న్యూస్ :-** బాధ్యతలు స్వీకరించిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజలతో అనుకూల దృక్పథం కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి వెల్లడించారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ లో లైఫ్ కోచ్ మోటివేషన్ స్పీకర్ డాక్టర్ ఎన్.రాంబాబు నిర్వహించిన స్ట్రెస్ మేనేజ్మెంట్, పాజిటివ్ థింకింగ్ పై జిల్లా అధికారులకు, ఉద్యోగులకు ఏర్పాటుచేసిన ఓరియంటేషన్ అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. డిఆర్ఓ రామునాయక్, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి లీలావతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులపై ప్రజలు ఎంతో నమ్మకంగా ఉంటారని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజలతో అనుకూల దృక్పథం కలిగి సత్సంబంధాలు పెంచుకోవాలన్నారు. ప్రజలతోపాటు, ప్రజాప్రతినిధులు, క్రింది స్థాయి సిబ్బందిని




సమన్వయం చేసుకొని ప్రభుత్వం జారీ చేస్తున్న సర్వీసులను మెరుగైన రీతిలో ప్రజలకు అందించేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పరంగా ఏదేని అంశం తనకు సంబంధించినది కాదని త్రోసిపుచ్చకుండా ప్రజలకు ఏ రీతిలో సర్వీసులు అందించగలమో ఆలోచించి మానవతా దృక్పథంతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సహ ఉద్యోగులు, క్రింది స్థాయి సిబ్బంది ఉన్నతాధికారులతో సత్సంబంధాలు కలిగి షట్ చక్ర బంధంతో పనులు చేస్తే విజయాలు సాధ్యమవుతాయని కలెక్టర్ తమ అభిప్రాయాన్ని వెళ్లబుచ్చారు. గంభీరత్వానికి పోయి ప్రతికూల దృక్పథాలతో పనిచేస్తే ఆత్మసంతృప్తికి ఆటంకం ఏర్పడుతుందని కలెక్టర్ తెలిపారు. తాము నిర్వహిస్తున్న విధులపై పట్టు సాధిస్తేనే ఉన్నత స్థితికి వెళ్లగలమని కలెక్టర్ సూచించారు. మనం చేసే ఉన్నతమైన ఆలోచననే ఫలితాలను తీసుకొస్తాయని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం లైఫ్ కోచ్ అండ్ మోటివేషన్ స్పీకర్ డాక్టర్ ఎన్. రాంబాబు మానసిక ఒత్తిడి, శారీరిక ఒత్తిడి తగ్గించుకునే అంశాలపై క్షుణ్ణంగా వివరించారు. క్షమించే గుణం, కృతజ్ఞతా భావం, ఆహారపు అలవాట్లు, ఆధ్యాత్మిక భావనలు కలిగి ఉంటే ఒత్తిడికి గురి కావాల్సిన ఆవశ్యకత ఏర్పడదన్నారు.

# వేతనదారులకు ఉపాధి పనులు కల్పించండి

## ఎంఎస్ఎంఈ యూనిట్ల సర్వేను పూర్తి చేయండి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 05, రిపబ్లిక్ న్యూస్ :-** జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద వేతనదారులకు పనులు కల్పించి నిర్దేశించిన లక్ష్యాన్ని మార్చి 31వ తేదీలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఏపిడి, ఏపీఓలను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉపాధి హామీ లక్ష్యాల ప్రగతిపై సమీక్షించారు. ఈ సమావేశంలో డ్వామా ఇంచార్జి పిడి భాస్కర నాయుడు, జిల్లా పరిశ్రమల మేనేజర్ జవహర్ బాబు తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి హామీ కింద వేతనదారులకు పనులు కల్పించి నిర్దేశించిన లక్ష్యంలో పెండింగ్ ఉన్న 17 లక్షల పని దినాలను మార్చి 31వ




తేదీలోగా పూర్తి చేయాలని ఎంపిడిఓ, ఏపిడి, ఏపీఓలను ఆదేశించారు. బేతంచెర్ల, కొత్తపల్లి, ఆళ్లగడ్డ, సిరివెళ్ల, బండి ఆత్మకూరు తదితర మండలాల్లో ఉపాధి వేతన దారులకు పనులు కల్పించడంలో వెనుకబడి ఉన్నారని పనితీరు మెరుగుపరుచుకుని ఆశించిన రీతిలో ప్రగతి కనపరచాలని కలెక్టర్ ఆదేశించారు. లేబర్ బడ్జెట్ కింద వేతన దారులకు వంద రోజులు పని దినాలు కల్పించడంలో పూర్తిగా వెనుకబడి ఉన్నారన్నారు. పనులు కల్పించే అవకాశాలు ఉన్న ప్రతి ప్రదేశంలో కూడా పనులు కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పశుగ్రాస విత్తనాల సాగుకు కూడా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా బ్యాంకు ఖాతాదారులకు ఆధార్ కార్డుతో అనుసంధానం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇంకా హౌస్ హోల్డ్ మ్యాపింగ్ కింద 59 వేల మంది రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్లో ఉన్న 30వేల ఎమ్ఎస్ఎంఈ యూనిట్ల సర్వే ప్రక్రియ ను కూడా వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు

# ఏ ఒక్క విద్యార్థి నష్టపోకుండా, పాఠశాలలు అందుబాటులో ఉండేలా ప్రతిపాదనలు ఉండాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, ప్రతినిధి ఫిబ్రవరి 05:- రిపబ్లిక్ న్యూస్**

ఏ ఒక్క విద్యార్థి నష్టపోకుండా, పాఠశాలలు అందుబాటులో ఉండేలా ప్రతిపాదనలు ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.. బుధవారం పాఠశాలల బలోపేతం – రీస్ట్రక్చరింగ్ అంశం పై కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నియోజకవర్గ స్పెషల్ అధికారులతో, డిప్యూటీ విద్యాశాఖాధికారులతో, మండల విద్యాశాఖాధికారులతో కలెక్టర్ కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మండల విద్యా శాఖాధికారులతో మాట్లాడుతూ పిల్లలకు ఇబ్బందులు కలగకుండా రీస్ట్రక్చరింగ్ జరగాలని ఆదేశించారు..పాఠశాల విద్యా




వ్యవస్థ బలోపేతం అయ్యేలా ప్రతిపాదనలను రూపొందించాలని సూచించారు..కర్నూలు, ఆదోని, పత్తికొండ నియోజకవర్గాలకు సంబంధించిన క్లస్టర్ల వారీగా పాఠశాలలు, విద్యార్థుల వివరాలను మండల విద్యా శాఖాధికారులను అడిగి తెలుసుకున్నారు..అవసరం ఉన్న చోట పాఠశాలలకు అప్రోచ్ రోడ్లు ఏర్పాటుకు ఎస్టిమేట్లు తయారు చేసి



ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖాధికారిని ఆదేశించారు... సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జిల్లా విద్యా శాఖాధికారి శామ్యూల్ పాల్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, డిఆర్డిఎ పిడి నాగశివలీల, డి పి ఓ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు..

# ఫిబ్రవరి 8 వ తేదీ నంద్యాల జిల్లా స్థాయి చెస్ పోటీలు

### - ఓపెన్ కేటగిరిలో స్త్రీ, పురుషుల కు ప్రత్యేక విభాగాలలోలి

### -రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక

**నంద్యాల ఫిబ్రవరి 5( రిపబ్లిక్ న్యూస్) :**

ఆంధ్ర అసోసియేషన్ నిర్వహించబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ శనివారం టెక్కే భరతమాత గుడి దగ్గర ఉన్న నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో, జిల్లా స్థాయి ఓపెన్ కేటగిరిలో మహిళలకు, పురుషులకు వేరు వేరు విభాగాలలో చెస్ పోటీలు కెవిఆర్ ఆసుపత్రి ప్రముఖ ఎముకలు,కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.రాజశేఖర్ రెడ్డి సౌజన్యంతో నిర్వహించడం జరుగుతుంది. ఈనెల ఏడవ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్ సైట్ లో ఎంట్రీలు నమోదు చేసుకోవాలి.ఇతర వివరాలకు నెంబర్ 9010451585 సంప్రదించాలని డాక్టర్ జి.రవికృష్ణ అధ్యక్షులు, జి.రామసుబ్బారెడ్డి కార్యదర్శితెలిపారు

# మహాకుంభ మేళాలో పుణ్య స్నానం చేసిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాల ఫిబ్రవరి 5 (రిపబ్లిక్ న్యూస్) :** ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగా రాజ్ లో జరుగుతున్న మహా కుంభ మేళాలో బుధవారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొని గంగా, యమున, సరస్వతి నదుల సంగమం త్రివేణి సంగమంలోని వి ఐ పి ఘాట్ లో పుణ్య స్నానం చేశారు. 144 ఏళ్ల కోసారి వచ్చే మహాకుంభ మేళాలో పాల్గొని త్రివేణి సంగమంలో పుణ్య స్నానం చేయడం అదృష్టంగా భావిస్తున్నాను అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.



మహాకుంభ మేళాలో పాల్గొని త్రివేణి సంగమంలో పుణ్య స్నానం చేస్తున్న నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

# బండిఆత్మకూర్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

### జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా

**బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 5, (రిపబ్లిక్ న్యూస్):-** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా బండిఆత్మకూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం ఆయన స్టేషన్ను సందర్శించి అందులోని రికార్డులను పరిశీలించారు. అలాగే స్టేషన్ పరిసరాలు పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన వాహనాల వివరాలు అడిగి తెలుసుకుని చట్ట పరిధిలో డిస్పోజల్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సీఐ శ్రీనివాస రెడ్డి, ఎస్ ఐ జగన్మోహన్ లను ఆదేశించారు.అనంతరం పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకుని త్వరగా విచారించి పరిష్కరించాలని చెప్పారు. స్టేషన్ రికార్డులు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని ఆదేశించారు. బండిఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో సి సి కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతను తెలియచేస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని, వీలైనంత తక్కువ సమయంలో ఎక్కువ సి.సి కెమెరాలను అమర్చుకునేలా చర్యలు తీసుకోవాలని ఎస్పైకి తెలియజేశారు.ప్రజలు సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా అవగాహన కల్పించాలనీ కోరారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలకు వెళ్లి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులపై సత్వరం స్పందించి



రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పి అది రాజ్ సింగ్ రాణా

ఫిర్యాదిదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి,క్షుణ్ణంగా విచారించి నిర్దిష్ట సమయంలో చట్ట పరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. పాత నేరస్థులు, నేర చరిత్రగలవారు, అనుమానితులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలనీ చెప్పారు.రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను(బ్లాక్ స్పాట్స్) గుర్తించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.సిబ్బందితో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి విధులు అడిగి తెలుసుకుని వృత్తి నైపుణ్యం పెంపొందించుకునేందుకు, మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. వృత్తి పరమైన సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిశీలించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ తనిఖీలు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఏకాగ్రతే విజయానికి సోపానం

- సమయ సద్వినియోగంతో మంచి ఫలితాలు
- మహానంది మండలంలో డిఈవో ఆకస్మిక తనిఖీలు
. - ఎస్. ఎస్. సి విద్యార్థులకు దిశా నిర్దేశం

**మహానంది, ఫిబ్రవరి 5 ,(రిపబ్లిక్ న్యూస్):** విద్యార్థులు ఏకాగ్రతతో చదివి సమయాన్ని సద్వినియోగం చేసుకోగలిగితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని నంద్యాల జిల్లా విద్యాధికారి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం గాజులపల్లె, గోపవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డిఈవో



సందర్శించారు. గాజులపల్లె లో ఉదయం ఎస్ .ఎస్. సి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించారు . ప్రధానోపాధ్యాయురాలు రవణమ్మ, ఉపాధ్యాయులు రమేష్ ,వెంకటేశ్వర్లుతో పదవ తరగతి విద్యార్థుల విజయానికి ఉపకరించే 100 రోజుల ప్రణాళిక అమలు గురించి మాట్లాడారు.అనంతరం ఆయన గోపవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చేరుకుని విద్యార్థులు, ఉపాధ్యాయుల సమయపాలన పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులు భాస్కర్ తో పదవ తరగతి విద్యార్థుల ప్రగతిపై మాట్లాడి తగు సూచనలు ఇచ్చారు. పుస్తక పఠనానికి ప్రాధాన్యమిచ్చి క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని విద్యార్థులకు సూచించారు. డిఈఓ సందర్శించిన రెండు పాఠశాల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు మహానంది మండల విద్యాధికారి ఎం.రామసుబ్బయ్య తెలిపారు.

# గీత కార్మికుల మద్యం షాపుల దరఖాస్తుకు 8 వ తేదీ వరకు గడువు పంపు...

### ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 38 దరఖాస్తులు వచ్చాయ్..

### సిండికేట్ అయిన దరఖాస్తుల తక్కువ వచ్చిన డ్రా తీయబడదు..

### స్వేచ్ఛగా నిర్భయంగా దరఖాస్తు చేసుకోండి..

**నంద్యాల ఫిబ్రవరి 5 (రిపబ్లిక్ న్యూస్) :** గీత కార్మికుల్లోని ఈడిగ, గౌడ గౌడ్ ఉపకులాలకు చెందిన వారికి కటాయించిన 11 మద్యం షాప్ లకు ఇప్పటి వరకు 38 దరఖాస్తులు వచ్చాయని, ఈనెల 5 వ తేదీతో ముగియాల్సిన గడువును ఎనిమిదో తేదీ వరకు పొడిగించారని ఆసక్తి కలిగిన గీత కార్మికుల ఉపకులంలోని ఈడిగ, గౌడ, గౌడు లు దరఖాస్తు చేసుకోవాలని ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ రవికుమార్ తెలిపారు. బుధవారం ఆయన చాంబర్లో విలేకరులతో మాట్లాడుతూ గీత వృత్తిదారులలోని ఉప కులాలకు 10 శాతం మద్యం షాపులను కేటాయించ్చిందని తెలిపారు. రాష్ట్రంలో 335 షాపులను కేటాయించగా నంద్యాల జిల్లాలో 11 మద్యం షాప్ లను కేటాయించిందన్నారు. అందులో గౌడ్ ఉప కులానికి-3, ఈడిగ ఉప కులానికి-7, గౌడ ఉప కులానికి-1 మద్యం షాప్లను కేటాయించిన్నట్లు వెల్లడించారు.వీటిలో నంద్యాల, నందికొట్కూరు, జూపాడు బంగ్లా, డోన్, డోన్ రూరల్, ఉయ్యాలవాడ, పాములపాడు ఈడిగ ఉప కులానికి, ఆళ్లగడ్డ ఆత్మకూర్, కొత్తపల్లి గౌడ్ ఉప కులానికి కేటాయించగా, పగిడ్యాల గౌడ ఉప కులానికి కేటాయించారన్నారు.నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుండి ఫిబ్రవరి 5 వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఎక్సైజ్ శాఖలో దరఖాస్తులు సమర్పించాలని ప్రకటించినప్పటికీ, దరఖాస్తులు తక్కువ రావడంతో ప్రభుత్వం 8 వ తేదీ వరకు గడువు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. 8వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఎక్సైజ్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, ఒకవేళ రహస్యంగా దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఆన్లైన్లో చేసుకోవచ్చున్నారు. %ష్ట్రజూటం జూతీశీయవ్ష్. జశీఎ% లాగిన్ అయి వారి ఫోన్ నెంబర్ పెట్టుకుని ఓటిపిలో లాగిన్ అయిన ఏదైనా ఒక ఐడెంటి కార్డు నంబర్ వారి పేరు తండ్రి పేరు మూడు వివరాలు ఇచ్చి తన అకౌంట్లో ఉన్న రెండు లక్షలను నాన్ రిఫండబుల్ ఫీజు కడితే వీరికి వెంటనే ఎంట్రీ పాస్ వస్తుందన్నారు. దీన్ని తీసుకొని 10 వ తారీకు ఉదయం 9 గంటలకు కలెక్టర్ ఆఫీసుకు చేరుకోవాలన్నారు.అదే రోజు కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో డ్రా తీయనున్నట్లు ఆయన ప్రకటించారు. దరఖాస్తుతో పాటు గీత కార్మికుల్లోనే మూడు ఉప కులాలకు చెందిన ఈడిగ, గౌడ, గౌడులు తహశీల్దార్చ తీసుకున్న సబ్ కాస్ట్ సర్టిఫికెట్లను జతపరచాలన్నారు. ఒక వేళ తహసీల్దార్ ఇవ్వకుంటే కలెక్టర్ కు పిర్యాదు చేయవచ్చాన్నారు. ఇప్పటికే ఉపకులాలకు సంబందించి సర్టిఫికెట్లు ఇవ్వాలని తహసీల్దార్ లకు కలెక్టర్ ఆదేశాలు ఇచ్చియున్నారని ఆయన తెలిపారు. తన నంబర్



8008828467కాల్ చేసిన సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు.ఒక వేళ బోగస్ సర్టిఫికెట్లు సమర్పిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నంద్యాల, డోన్, ఆళ్లగడ్డ, ఆత్మకూరు మున్సిపాలిటీలకు సంబంధించి దరఖాస్తుదారులు రెంటల్ ఎక్సైజ్ ట్యాక్స్ను రూ.35.75 లక్షలు, పగిడ్యాల, జూపాడుబంగ్లా, డోన్ రూరల్, ఉయ్యాలవాడ, కొత్తపల్లి పాములపాడు సంబంధించిన దరఖాస్తుదారులు రూ.30.25 లక్షలు రెంటల్ ఎక్సైజ్ ట్యాక్స్ను చెల్లించాలన్నారు.లైసెన్స్ ఫీజు లో వీరికి 50 శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఒక్కో షాపుకు 8 అప్లికేషన్లు వచ్చిన, తక్కువ వచ్చిన, సిండికేట్ అయినా మద్యం షాపులకు డ్రా తీయబడదని ఈఎస్ రవికుమార్ స్పష్టం చేశారు. దరఖాస్తుదారులు భయానికి గురికాకుండా ప్రలోభాలకు గురి కాకుండా నేరుగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు విలేకరుల సమావేశంలో ఈఎస్ తో పాటు డివిజన్ సిఐ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com